మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | గురువారం | 17-07-2025 | సంపుటి : 14 | సంచిక :41 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Thursday | 17-07-2025 | Volume :14 | Issue:41 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం

కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## బీసీ రిజర్వేషన్ల చుట్టూ

# పొలిటికల్ వార్



తెలంగాణ స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం రూపొందించిన ఆర్డినెన్స్‌పై గవర్నర్ నిర్ణయం కీలకం కావడంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం తెలిపితేనే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు దక్కే అవకాశం ఉంటుంది. ఒకవేళ గవర్నర్ తిరస్కరించడమో లేక అభ్యంతరాలు వ్యక్తం చేస్తే రిజర్వేషన్ల పెంపు నిలిచిపోయే ప్రమాదం ఉంది. మరి ఈ ఆర్డినెన్స్‌పై గవర్నర్ సంతకం పెడతారా%ౌ%? లేక న్యాయ, రాజ్యాంగ పరిశీలనకు పంపుతారా%ౌ%? అన్నది ఆసక్తికరంగా మారింది. ఒకవేళ రాజ్యాంగ పరిశీలనకు వంపిస్తే మాత్రం నిర్ణయం తీసుకునేందుకు కొంత ఆలస్యమయ్యే అవకాశం ఉంది. గవర్నర్ ఆర్డినెన్స్‌ను తిరస్కరిస్తే పరిస్థితి ఏమిటీ, ప్రభుత్వం ఏ విధంగా ముందుకు వెళ్తుందనే అంశంపై కూడా ఉత్కంఠ నెలకొంది.

మరోవైపు బీసీ రిజర్వేషన్ల చుట్టూ తెలంగాణలో పొలిటికల్ వార్ కంటిన్యూ అవుతూనే ఉంది. ముస్లింలను బీసీ జాబితాలో చేర్చడాన్ని తాము ఒప్పుకోబోమని, ఆ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి వంపిస్తే తిరస్కరిస్తామని తెలంగాణ బీజేపీ చెబుతోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు పేరుతో ముస్లింలకు 10% రిజర్వేషన్లు అమలు చేయడం దుర్మార్గమని మండిపడుతున్నారు. ముస్లింలను బీసీ రిజర్వేషన్ల జాబితా నుంచి తొలగించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని తెలంగాణ బీజేపీ నేతలు హెచ్చరిస్తున్నారు.

ఇటు ప్రభుత్వం మాత్రం%ౌ% స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపు అంశాన్ని సీరియస్‌గా తీసుకొని.. మరింత వేగంగా ముందుకెళ్తోంది. అందులోభాగంగానే ఆర్డినెన్స్ ఫైల్ రాజ్‌భవన్‌కు వెళ్లింది. సంబంధిత మంత్రి, సీఎం సంతకాలు చేసి గవర్నర్ జిష్ణుదేవ్ శర్మకు ఆర్డినెన్స్ ఫైల్‌ను వంపారు. 285(%ూ%) సెక్షన్‌లో సవరణ చేస్తూ%ౌ% ఎటువంటి లీగల్ చిక్కులు రాకండా ముసాయిదా డ్రాఫ్ట్‌ను గవర్నర్‌కు పంపారు. గవర్నర్ నుంచి ఆమోదం రాగానే ఆర్డినెన్స్ నోటిఫికేషన్ విడుదల చేయనుంది ప్రభుత్వం. అయితే గవర్నర్ ఏ నిర్ణయం తీసుకుంటారన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

## తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశంలో

# సంచలన నిర్ణయాలు..



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నీటి పంపకాలు, ప్రాజెక్టులకు సంబంధించి ఢిల్లీ వేదికగా జరిగిన కీలక సమావేశం ముగిసింది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. తెలుగు రాష్ట్రాల నీటిపారుదల శాఖ మంత్రులు ఉత్తమ్, నిమ్మల రామానాయుడు, ఏపీ, తెలంగాణ సీఎస్‌లు, నీటిపారుదల శాఖ కార్యదర్శులు హాజరయ్యారు. రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాలకు సంబంధించి ఢిల్లీ జరిగిన ఈ సమావేశం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర ఉత్కంఠ రేపింది. రెండు రాష్ట్రాల మధ్య నీటి వివాదాల ఎజెండాగా ఈ సమావేశం జరిగింది. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును సింగిల్ పాయింట్ ఎజెండాగా ఏపీ ప్రతిపాదించింది. 13 అంశాలను ఎజెండాలో ప్రతిపాదించిన తెలంగాణ ప్రభుత్వం .. పాలమూరు- రంగారెడ్డి, డిండి, సమ్మక్క సాగర్, ప్రాణహిత చేవెళ్ల సహా.. కీలక ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని ప్రతిపాదనల్లో పేర్కొంది. దాదాపు గంటన్నరపాటు ఈ సమావేశం జరిగింది.

2లో

## సీఎంల భేటీపై

# కేటీఆర్ హాట్ కామెంట్స్..



హైదరాబాద్, జులై 16: న్యూఢిల్లీలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్.. తన ఎక్స్ ఖాతా వేదికగా బుధవారం స్పందించారు. ముసుగు వీడింది, నిజం తేటతెల్లమయ్యిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 48వ ఢిల్లీ పర్యటన గుట్టు రట్టయ్యిందని వ్యంగ్యంగా పేర్కొన్నారు. నిధులు రాహుల్ గాంధీకి, నీళ్లు చంద్రబాబుకి అన్నారు. తెలంగాణా వ్యతిరేకిని ముఖ్యమంత్రిగా గెలిపించినందుకు.. బూడిద తెలంగాణ ప్రజలకి! అని తెలిపారు.బనకచర్ల గురించి చర్చే రాలేదని బుకాయించి%ౌ%. గురుదక్షిణగా గోదావరి జలాలను అప్పచెప్పడం కోసమా నువ్వు గద్దెనెక్కింది? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. జై తెలంగాణ అనడానికి ఉన్న సిగ్గు%ౌ%. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల హక్కులను చంద్రబాబుకి ధారపోయడానికి మాత్రం లేదా? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు.కోవర్టులు ఎవరో, తెలంగాణ కోసం కొట్లాడిన వారు ఎవరో%ౌ%ఈ రోజుతో తేలిపోయిందని స్పష్టం చేశారు. నీ గురువుపై విశ్వాసం చూపించడానికి.. తెలంగాణ విధ్వంసం కావలసిందేనా? అంటూ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకెందుకు రెండు రాష్ట్రాలు, ఇద్దరు ముఖ్యమంత్రులు? నిన్ను ఎన్నుకున్న పాపానికి.. చెరిపేయి సరిహద్దులు! అంటూ సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. తెలంగాణా మీద నీ అక్కసు చల్లారుతుందేవో! జై తెలంగాణా అనాల్సిన బాధ నీకు తప్పుతుందేమో!.. ఒక్క మాట గుర్తు పెట్టుకో.. ఒక్క బొట్టు నీరు అక్రమంగా అప్పజెప్పినా, మరో పోరాటం చూస్తావంటూ సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రాంతేతరుడు మోసం చేస్తే తరిమి, తరిమి కొడతాం! ప్రాంతం వాడు మోసం చేస్తే ఇక్కడే పాతి పెడతాం! తెలంగాణను పీక్కుతింటున్న రాబందుల పని తప్పక పడతామని ఈ సందర్భంగా కేటీఆర్ హెచ్చరించారు. ఇక ఇదే అంశంపై మాజీ మంత్రి హరీష్ రావు తెలంగాణ భవన్‌లో స్పందించారు. తెలంగాణలో రేవంత్ ం కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని వ్యంగ్యంగా అన్నారు. బనకచర్ల ప్రాజక్ట్‌పై కమిటీ ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి ఒప్పుకోవటం తెలంగాణకు ద్రోహం చేయటమేనని పేర్కొన్నారు. కమిటీ రిపోర్ట్‌కు ఒప్పుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొనడం దుర్మార్గమని తెలిపారు. బనకచర్ల ప్రాజక్టును ఒప్పుకునే ప్రసక్తే బీఆర్ఎస్ పార్టీకి లేదని ఈ సందర్భంగా హరీష్ రావు కుండ బద్దలు కొట్టారు. బనకచర్ల నిర్మించాలని కమిటీ చెప్తే సీఎం రేవంత్ రెడ్డి ఒప్పుకుంటాడా? అంటూ సందేహం వ్యక్తం చేశారు.

## కేంద్ర కేబినెట్ భేటీ..

# పలు కీలక నిర్ణయాలు

న్యూఢిల్లీ, జులై 16: ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ బుధవారం న్యూఢిల్లీలో సమావేశమైంది. ఈ సమావేశంలో కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అలాగే యాక్సియం - 4 మిషన్ విజయం కావడంపై హర్షం వ్యక్తం చేసింది. ఈ మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష యాత్రకు సురక్షితంగా వెళ్లి వచ్చిన భారతీయ వ్యోమగామి శుక్లాను అభినందించింది.దేశంలో రైతుల అభ్యున్నతి కోసం కేంద్రం ప్రాధాన్యత ఇస్తునట్లు తెలిపింది. అందులో భాగంగా ప్రైమ్ మినిస్టర్ దన్ ధ్యాన్ క్రిష్ యోజన కోసం ఏడాదికి రూ. 24 వేల కోట్లు కేటాయించాలని నిర్ణయించింది. అలాగే ఈ పథకం కింద 100 జిల్లాల అభివృద్ధి కోసం చర్యలు చేపట్టనున్నారు.



పునరుత్పాదక శక్తిలో పెట్టుబడి పెట్టడంతోపాటు జాతీయ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) సంస్థను బలోపేతం చేయాలని కూడా నిర్ణయించింది.అలాగే ఎన్టీపీసీ అనుబంధ సంస్థ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను అభివృద్ధి పరిచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపింది. ఎన్టీపీసీ ఈక్విటీ ఇన్ఫ్యూషన్ రూపంలో ఎన్‌జీఈఎల్‌లో ఇప్పటి వరకు రూ. 7,500 పెట్టుబడి పెట్టినట్లు వివరించింది. ఇక ఎన్‌జీఈఎల్‌లో రూ. 20 వేల కోట్ల పెట్టుబడికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

# హైదరాబాద్ నగరవాసులకు గుడ్‌న్యూస్..

## ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌పై మంత్రి కీలక ప్రకటన!



హైదరాబాద్ నగర వాహనదారులకు శుభవార్త. నగరంలోని ప్రముఖ ఎలివేటెడ్ కారిడార్‌లలో ఒకటైన ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు త్వరలోనే పూర్తి కానున్నాయి. ఈ మేరకు రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఈరోజు మంత్రి స్థానిక ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డితో కలిసి కారిడార్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. "కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రాజెక్టు ఆలస్యమైందని.. అయితే ఈ ఏడాది దసరా నాటికి కారిడార్‌ను ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఆలస్యానికి ఎవ్వరినీ వ్యక్తిగతంగా బాధ్యులుగా నిలబెట్టాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు.ఉప్పల్ చౌరస్తాలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు, ఘట్‌కేసర్, యాదాద్రి, వరంగల్ వైపు వెళ్లే వాహనదారులకు వేగవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు ఈ ఎలివేటెడ్ కారిడార్ రూపుదిద్దుకుంది. ఈ ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్ట కేంద్ర ప్రభుత్వం (%చీనూ×%) ఆధ్వర్యంలో నిర్మితమవుతోంది. దీని అంచనా వ్యయం రూ. 626.76 కోట్లు కాగా..భూసేకరణ

2లో

# కల్తీ.. కిక్కు..

ఈత, తాటి చెట్ల నుంచి తీసే స్వచ్ఛమైన కల్లుకు బదులుగా కల్తీ కల్లును సరఫరా చేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. జిల్లా కేంద్రంలో చెట్లు తక్కువగా ఉన్నా కల్లు ఎక్కువగా సరఫరా అవుతోంది. చెట్ల నుంచి వచ్చే కల్లు తక్కువగా ఉంటే ఆ కల్లును పదింతలు చేసి సరఫరా చేసి సొమ్ము చేసుకుంటున్నారు. కిక్ ఎక్కించే మత్తుపదార్థాలు కలిపి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. కల్తీబారిన పడి అనేక కుటుంబాలు చితికిపోతున్నాయి. లేని రోగాలను కొని తెచ్చుకొని ఆర్థికంగా దెబ్బతింటున్నారు. మంచిర్యాల మున్సిపాలిటి పరిధిలో ఒక కల్లు డిపోలో పది కౌంటర్లు ఉన్నాయి. దీనిలో టీసీఎస్ పరిధిలో కల్లు దుకాణాలు నాలుగు ఉన్నాయి. మంచి ర్యాల రంగపేట, హమాలీవాడలో ఒకటి, నస్పూర్ మండలంలో సంఘం మల్లయ్యపల్లె, శ్రీరాంపూర్ పరిధిలో పోలీసుస్టేషన్ సమీపంలో రెం డు లైసెన్స్ లేకున్నా కల్లు దుకాణాలు నడుపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.మంచిర్యాల పట్టణం కాలేజీ రోడ్డులో కల్లు కంపౌండ్ నిర్వహిస్తున్నారు. దీనికి 30 కిలోమీటర్ల పరిధిలో ఈత, తాటి కల్లును సేకరించి ఆయా కౌం టర్లకు వాహనం ద్వారా సీసాల ద్వారా సరఫరా చేస్తుంటారు. రోజుకు సుమారు వంద పెట్టెల కల్లును విక్రయి స్తున్నారు. ఒక్క రోజు కల్లు ద్వారా 30వేల నుంచి 40వేల వరకు అమ్ముతుంటారు. చుట్టు పక్కల ప్రాంతంలో కల్లు దొరకక పోవడంతో చెట్ల నుంచి తీసు కల్లులో పెద్దమొత్తంలో నీరు, మత్తును ఇచ్చే రసాయనాలు కలుపుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఈత చెట్లు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మినహా మిగితా కల్లు విక్రయాలు జరిగే చాలా ప్రాంతాల్లో ఇదే విధంగా వ్యవహరిస్తున్నారు.



## తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశంలో సంచలన నిర్ణయాలు..

గోదావరి, కృష్ణా నదీ జలాలపై మంచి వాతావరణంలో చర్చలు జరిగాయని.. ఇచ్చిపుచ్చుకునేవిధంగా ఆహ్లాదకరంగా చర్చలు జరిగాయని నిమ్మల రామానాయుడు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం కమిటీ వేస్తామని కేంద్రం తెలిపిందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. కృష్ణా నది బోర్డు అమరావతిలో ఉండేలా నిర్ణయం తీసుకున్నామని.. గోదావరి బోర్డు తెలంగాణలో ఉండేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. సోమవారం(జులై 21) లోగా కమిటీ వేస్తారని.. పోలవరం-బనకచర్లపై టెక్నికల్, అడ్మినిస్ట్రేషన్ సభ్యులతో కమిటీ వేయాలని నిర్ణయించామన్నారు. రెండు రాష్ట్రాలకు న్యాయం జరిగేలా నిర్ణయం తీసుకున్నాం.. రెండు రాష్ట్రాలు అయినా ప్రజలు ఒక్కటే అందరికీ న్యాయం జరగాలని నిమ్మల పేర్కొన్నారు.ఇక.. ప్రాజెక్టుల విషయంలో ఏపీ, తెలంగాణ మధ్య కొన్నాళ్లుగా వాటర్ వార్ జరుగుతోంది. ప్రధానంగా.. గోదావరిపై ఏపీ ప్రభుత్వం నిర్మించాలనుకుంటున్న బనకచర్ల ప్రాజెక్ట్ వ్యవహారం తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. బనకచర్ల అజెండాగా తెలుగు రాష్ట్రాల రాజకీయం భగ్గుమంటోంది. సరిగ్గా ఇలాంటి సమయంలోనే బనకచర్లపై ఏపీ ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపడం మరింత హీట్ పెంచింది. ఇక.. రెండు రాష్ట్రాల మధ్య వివాదాల నేపథ్యంలో కేంద్రం జోక్యం చేసుకుని.. ఢిల్లీ వేదికగా ఇద్దరు సీఎంలతో కీలక సమావేశం నిర్వహించింది.

## హైదరాబాద్ నగరవాసులకు గుడ్‌న్యూస్.. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌పై మంత్రి కీలక ప్రకటన!

వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోంది. భూసేకరణకి రూ. 330 కోట్ల నుంచి రూ. 768 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా. నిర్మాణానికి ఎదురైన సవాళ్లు ఈ ప్రాజెక్టు 2017లో ప్రారంభమైనా, అనేక సాంకేతిక, పరిపాలనా కారణాలతో పనులు నెమ్మదించాయి. మొదట ప్రాజెక్టును చేపట్టిన గాయత్రీ సంస్థ వెనక్కు తగ్గడంతో జాప్యం ప్రారంభమైంది. భూసేకరణ, యుటిలిటీల మార్పిడి (విద్యుత్ లైన్లు, నీటి పైపులు మొదలైనవి) వంటి సమస్యలు నిర్మాణాన్ని నిలిపివేశాయి.

ఈ ఆలస్యాల కారణంగా రోజూ ఉప్పల్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతూ, ప్రజలు గుంతల రోడ్లపై ప్రయాణిస్తూ తీవ్ర అసౌకర్యాలు అనుభవిస్తున్నారు. ఈ కారిడార్ పూర్తి అయితే హైదరాబాద్ తూర్పు ప్రాంత ప్రజలకు పెద్దగా ఉపశమనం లభిస్తుంది. జాతీయ రహదారి 163 (%చీఎ%-163) మీద రాకపోకలు సులభతరం అవుతాయి. ఔట్‌ఘట్, యాదాద్రి, వరంగల్ దిశగా ప్రయాణించే వాహనదారులకు ప్రయాణ సమయం తగ్గుతుంది. ఇది పూర్తి అయిన తర్వాత నగర రహదారి మౌలిక సదుపాయాల్లో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుంది.

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఘట్కేసర్ జూలై 16(నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో గురువారం (17.07.25) ఘట్కేసర్ ఏ ఈ యశ్వంత్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 13.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ప్రశాంత్ నగర్ కాలనీ ఆఫ్ ఎన్ఎఫ్సీ నగర్, అగ్రికల్చర్ ఏరియా ఇన్ బొక్కనిగూడ, ఏదులాబాద్. 14.00 నుండి 16.30 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, శివ రెడ్డి గూడా, ఘట్కేసర్ పోలీస్ స్టేషన్, ఎమ్మార్వో ఆఫీస్. మధ్యాహ్నం 15.00 నుండి 17.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఘనపూర్ అండ్ యమనంపేట్ ఇండస్ట్రియల్ ఏరియా.

పోచారం మున్సిపల్ పరిధిలో గురువారం(17.07.25) పోచారం ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 1300 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, జోడిమెట్ల, హిమగిరి కాలనీ, మాన్సని కాలనీ, అరుంధతి కాలనీ, వెంకట్ సాయి నగర్, స్వర్ణగిరి కాలనీ, చౌదర్ గూడా విలేజ్, వెంకటాద్రి టౌన్షిప్ ఫేస్ 2, సాయి నగర్. మధ్యాహ్నం 14.30 నుండి 1730 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, కొర్రెముల విలేజ్, వెంకటాపూర్ విలేజ్, మత్త విలేజ్, తేనుగూడెం విలేజ్, 2 బిహెచ్కె, వెంకటాద్రి ఫేస్ 3, ఎస్వీ నగర్, ఓయూ కాలనీ, శివాజీ నగర్, బాలాజీ నగర్, హర్ష హెూమ్స్, రానా బేకరీ ఎక్స్ రోడ్, ప్రత్యూష కాలనీ. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

## తొట్టిన ఊరేగింపుకు అరుణ్ పటేల్ కు ఆహ్వానం

**ఉప్పల్, జూలై 16 ( నమస్తే హైదరాబాద్):** హబ్సిగూడ డివిజన్ రామంతాపూర్ కామాక్షి పురం కమిటీ హాల్ దగ్గర తొట్టెల ఊరేగింపు సందర్భంగా సోమవారం 21 జులై సాయంత్రం 6 గంటలకు తొట్టెల ఊరేగింపు జరుగుతుంది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ హాజరుకావాలనే కమిటీ ఆహ్వానించింది. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం తొట్టెల ఊరేగింపు కంపెనీ విజ్ఞప్తి చేసింది.



## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ధర్మసాగర్ జూలై 16( నమస్తే హైదరాబాద్)** హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ రాంపూర్ గ్రామ పరిధిలో 6కోట్ల 34లక్షలతో సిసి రోడ్లు, సైడ్ డ్రైన్లు, త్రాగు నీటి పైప్ లైన్, వాటర్ సంప్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనులకు గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి గారితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణి చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాంపూర్ గ్రామ అభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడా లేని విధంగా 2కోట్ల రూపాయలతో ప్రధాన రహదారి నుండి రాంపూర్ గ్రామం వరకు డబుల్ లైన్ సిసి రోడ్డు నిర్మాణం చేసుకున్నామని అన్నారు. రాంపూర్ గ్రామంలో ప్రతీ గల్లీలో సిసి రోడ్డు, డ్రైన్ల నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో త్రాగు నీటి సమస్య పరిష్కారానికి కోటి 24లక్షలతో సంప్ నిర్మాణం చెసుకుంటున్నట్లు వివరించారు. గ్రామంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు ఇప్పించే బాధ్యత నాదని స్పష్టం చేశారు. ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని సూచించారు. రాంపూర్ మరియు స్టేషన్ పెండ్యాలలో స్మశాన వాటికలు కావాలని, మేయర్ గారు ప్రత్యేక దృష్టితో మంజూరు చేయాలనీ కోరారు. గ్రామానికి, గ్రామ ప్రజలకు ఉపయోగపడే పనికి గ్రామస్తులు సహకరించాలని తెలిపారు. ఏ ప్రభుత్వంలో అభివృద్ధి జరుగుతుందో ప్రజలు గమనించాలని పని చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం పై 8లక్షల కోట్ల అప్పులు ఉన్నా వాటికీ మిత్తిలు కడుతున్న పేద ప్రజల సంక్షేమాన్ని ఆపకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కొనసాగిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద ప్రజలకు ఉపయోగపడే పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళ్తుందని అన్నారు. మహిళకు ఫ్రీ బస్ సౌకర్యం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూపాయల గ్యాస్ సబ్సిడీ, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలను అందిటున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని పేద వర్గాల ఆకలిని గుర్తించి వారికీ కడుపు నిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో రేషన్ షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డు దారులకు 13వేల 500కోట్ల రూపాయల ఖర్చుతో 3కోట్ల 10లక్షల మందికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పేదలందరికి ఇల్లు ఇవ్వాలనే సంకల్పంతో ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 4లక్షల



50వేల ఇళ్ల నిర్మాణానికి 22వేల 500కోట్లు ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కొనియాడారు. అందులో భాగంగానే నియోజకవర్గానికి 3500 ఇల్లు వచ్చాయని, ఈ రోజు ఏ గ్రామానికి వెళ్లిన పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కనిపిస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కచ్చితంగా వస్తాయని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ఎవరూ కూడా పథకాల అమలులో ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులతో పాటు కేవలం 9రోజులలోనే 64లక్షల మంది రైతుల ఖాతాలలో 9వేల కోట్ల రూపాయలను రైతు భరోసా పథకం ద్వారా జమ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. 25లక్షల మందిరైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ, సన్నాలకు 500రూపాయల బోనస్ అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే సంక్షేమ ప్రభుత్వంగా, పేదవర్గాల ప్రభుత్వంగా పని చేస్తోందని పేర్కొన్నారు. కావున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, డిప్యూటీ కమిషనర్, ఈఈ, డిఈ ఇతర బల్దియా అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వన మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, కమిషనర్ రాజేష్



**ఘట్కేసర్ జూలై 16 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఔషపూర్ లో వంద రోజుల కార్యక్రమంలో భాగంగా వన మహెూత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ శ్రీమతి రాధిక గుప్త, ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ రాజేష్ హాజరయ్యారు. రాజేష్ మాట్లాడుతూ ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో ఇప్పటివరకు 5000 చెట్లు నాటడం జరిగిందని, ఇప్పటినుంచి ప్రతిరోజు చెట్లను నాటే ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. ఇంటింటి చెట్లు పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్త ఆధ్వర్యంలో చెట్ల పంపిణీ కార్యక్రమం మొదలుపెట్టడం జరిగింది. ఇంటింటి తడి చెత్త పొడి చెత్త ఏ విధంగా వేరు చేయాలో అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. మున్సిపల్ సిబ్బందికి ఆయుష్మాన్ భారత్ కార్డులను పంపిణీ చేసి వాటి వలన కలిగే ప్రయోజనాలను సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనురాగ్ అగ్రికల్చర్ యూనివర్సిటీ కాలేజ్ విద్యార్థులు, ఏఈ రాకేష్, మేనేజర్ వేణుగోపాల్, వార్డ్ ఆఫీసర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రాజేష్, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపిటిసి ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉంది

### జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి





**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం గ్రామంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉండాలని సన్నాహక సమావేశం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు కార్యక్రమానికి , ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డిమాటల్లాడుతూ జరగబోయే ఎంపీటీసీ ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు.

కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను గ్రామాలలో చెప్పాలని సుందర్ రాంరెడ్డి తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న మహిళా భృతి 2500 ఎందుకు ఇవ్వలేదని తెలిపారు.

కాంగ్రెస్ ఇస్తానన్న 4000 వృద్ధాప్య పెన్షన్ ఎందుకు మోసం చేశారని అన్నారు

కాంగ్రెస్ ఇస్తానన్న 3000 నిరుద్యోగుల భృతి ఎందుకు ఇస్తలేదు.ప్రతి ఆడబిడ్డకు ఎలక్ట్రిక్ స్కూటీ ఇస్తా అన్నారు ఎందుకు ఇవ్వలేదని గుర్తు చేసుకోవాలని సుందర్ రాంరెడ్డి అన్నారు.

కళ్యాణ లక్ష్మి లో తులం బంగారం మహిళలకు ఇస్తానని ఎందుకు ఇవ్వలేదని తెలిపారు.

దళిత బంధు 10 లక్షలు కాదు. 12 లక్షలు ఇస్తాం అన్న సన్నాసులు ఎందుకు ఇస్తలేరు.

రైతు భరోసా 16000 ఇస్తాం అని చెప్పి 12000 ఇస్తున్న అసమర్థ కాంగ్రెస్ మీద చర్చ జరగాలిప్రభుత్వానికి ఎన్నికల అప్పుడే రైతు బంధు గుర్తుకు వొస్తుంది నిజామా కదా మీరే ఆలోచించండి. కౌలు రైతుకి కూడా రైతు భరోసా ఇస్తాం అని ఎందుకు ఇయ్యలేదు.

ఒక్క సంవత్సరం లోపు 2 లక్షల ఉద్యోగుల భర్తీ చేస్తా అని ఎందుకు చేయలేదు.జాబ్ క్యాలెండర్ ప్రకారం ఎందుకు నోటిఫికేషన్ ఇవ్వవడంలేదు.

డిఏలుపీఆర్సీ అన్ని ఇస్తాం అని ఎందుకు మోసం చేసింద్రు

ఆటో అన్నలకి ఇస్తానన్న 10,000 ఎందుకు ఇయ్యలేదు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గంలో తన ఎంఎల్ఏ జీతం అభివృద్ధి కోసం ఖర్చు పెడుతా అని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఎక్కడ తన జీతం ఖర్చు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మండల ఇంచార్జ్ గాంధీ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి,కామారెడ్డి గూడెం ఎంపీటీసీ పరిధి ఇంచార్జ్ ఏల సుందర్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మల్లేష్, కోతి ప్రవీణ్ వంగ అర్జున్, కుతాటి నరసింహులు, కామారెడ్డి గూడెం గ్రామ ఇంచార్జ్ ఎదునూరు నరసింహారెడ్డి, గొల్లపెల్లి గ్రామ ఇంచార్జ్ కారు పోతుల బిక్షపతి,
కామారెడ్డి గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు గిరి యాదవ్,
,గొల్లపల్లి గ్రామ అధ్యక్షులు తీగల సత్యనారాయణ,
మన్ పహాడ్ గ్రామ పార్టీ అధ్యక్షుడు వర్రే సందీప్,
పార్టీ సీనియర్, నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాప్రా డివిజన్ అభివృద్ధికి రూ.కోటి 33 లక్షలతో చేపట్టనున్న పనులు

**౹-మందుముల పరమేశ్వర్‌రెడ్డి, స్వర్ణరాజ్ శివమణి కృషి ఫలితం**

**ఉప్పల్, జూలై 16 ( నమస్తే హైదరాబాద్ ):**కాప్రా డివిజన్‌కు మరోసారి భారీగా నిధులు మంజూరు అయ్యాయి. డివిజన్‌లోని కాలనీలలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు ఏకంగా రూ.కోటి 33 లక్షల నిధులను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి, కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి మంజూరు చేయించారు. బుధవారం మంజూరైన నిధులకు సంబంధించిన పత్రాలను కాలనీవాసులకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్లోని ఆయన నివాసంలో అందజేశారు. ఈ నిధులతో త్వరలోనే అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. డివిజన్‌కు భారీగా నిధులను మంజూరు చేసినందుకు ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి, స్వర్ణరాజ్ సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాప్రా డివిజన్‌లోని ఎల్లారెడ్డిగూడ శ్మశానవాటికలో అభివృద్ధి, సౌకర్యాల కల్పనకు రూ.84 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో స్మశాన వాటికలో సమస్యలు తీరిపోనున్నాయి. మరోవైపు డివిజన్‌లో కృష్ణానగర్, ఎల్లారెడ్డిగూడలలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సైతం మరో రూ.49.50 లక్షలు మంజూరు అయ్యాయి. ఆయా కాలనీలవాసులకు నిధుల మంజూరుకు సంబంధించిన పత్రాలను పరమేశ్వర్‌రెడ్డి, స్వర్ణరాజ్ అందచేశారు.౹-సీఎం రేవంత్‌రెడ్డి గారి చొరవతోనే నిధులు:పరమేశ్వర్‌రెడ్డి ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు భారీగా నిధులను రాబట్టి పనులను చేపడుతున్నట్టుగా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. అత్యధికంగా నిధులు రావడంలో సీఎం రేవంత్‌రెడ్డి గారి ప్రత్యేక చొరవ ఉందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులను రాబట్టేందుకు కృషి చేయనున్నట్టుగా తెలిపారు. కార్యక్రమంలో చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ,విఠల్ నాయక్,కాప్రా డివిజన్ అధ్యక్షులు కోబారి నాగశాషు, పూర్ణ యాదవ్, మల్లా రెడ్డి,నాగరాజు,శ్రీధర్



రెడ్డి, సత్తి రెడ్డి, అల్లం మల్లేష్, రాకేష్ యాదవ్,అల్లం లక్ష్మణ్, తండా జ్ఞానేశ్వర్ గౌడ్, మాధురి ధోమధర్ రెడ్డి, వర్ల రామ్ రెడ్డి,కోరమ శ్రీశైలం,అల్లాడి కుమార్ యాదవ్, ధుబాల నర్సింగ్, కావలి బాలయ్య, అశోక్,ఎల్లారెడ్డి గూడ గ్రామ వాసులు,కృష్ణానగర్ కాలనీ సభ్యులు ,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ప్రజలకు న్యాయం అందించాలి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్





**కాజీపేట్ జూలై 16 నమస్తే హైదరాబాద్**పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు పోలీస్ అధికారులు పారదర్శకంగా న్యాయం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ కాజీపేట పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం కాజీపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి పూలమొక్కను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండిరగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు,కేడీ,డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది" అని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా,కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, కాజీపేట ఎస్.ఐలు నవీన్‌కుమార్,లవణ్‌కుమార్,శివ పాల్గొన్నారు.

## విజయవాడ దుర్గమ్మను దర్శించుకున్న జర్నలిస్టు నేతలు ,నాయకులు



**కూకట్పల్లి ( నమస్తే హైదరాబాద్):** కూకట్ పల్లి ప్రాంతానికి చెందిన జర్నలిస్టు నేతలు నాయకులు బుధవారం విజయవాడ దుర్గమ్మ దేవాలయంలో అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు జర్నలిస్టు నేతలను నాయకులను ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారిని దర్శించుకుంటే కష్టాలు తొలగిపోయి అందరికీ సుఖసంతోషాలు కలుగుతాయనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు ఆర్కే దయాసాగర్, నిమ్మల శ్రీనివాస్, ఎం మహేందర్ నాయక్, శ్రావణ్ కుమార్, నాయకులు అల్లిపురం గోపాల్ రావు, సిహెచ్ హనుమంతు రావు, నిరంజన్ రెడ్డి, కే. లక్ష్మణ్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలు మరువలేనివి

### డిస్టిక్ డిఎంటి కోఆర్డినేటర్ గుడిపూడి వెంకటేశ్వరరావు

**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జులై 16:** సమాజంలోపేద ప్రజలకు లైన్స్ క్లబ్ చేస్తున్న సేవలు మరువలేని డిస్టిక్ డిఎంటి కోఆర్డినేటర్ గుడిపూడి వెంకటేశ్వరరావు అన్నారు బుధవారం మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో లైన్స్ క్లబ్ సూర్యాపేట వారి సౌజన్యంతో నూతనంగా తుంగతుర్తి ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ ను ప్రారంభించి మాట్లాడారు. అనంతరం తుంగతుర్తి క్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు బుక్స్ . పెన్నులు పంపిణీ చేశారు 1917 సంవత్సరంలో లైన్స్ క్లబ్బులు ప్రారంభమై 200కు పైగా దేశాలలో సుమారు 14 లక్షల మంది సభ్యత్వం పొంది అనునిత్యం ఉచిత సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు బుధవారం నూతన క్లబ్ ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమ నిర్వహించారు. క్లబ్ అధ్యక్షునిగా పోలవరపు సంతోష్ ప్రధాన కార్యదర్శిగా పులుసు వెంకన్న కోశాధికారిగా గుండగాని రాములను ఉపాధ్యక్షులుగా తల్లాడ కేదారి ప్రోగ్రాం కోఆర్డినేటర్లుగా ఓరుగంటి శ్రీనివాస్ ఎలగందుల గిరి యాదగిరి గౌడ్ కేతిరెడ్డి రవీందర్ రెడ్డి ఎన్నుకున్నారు. సభ్యులుగా తల్లాడ శ్రీను గుడిపూడి లక్ష్మణరావు ఎలగందుల సంజీవ, వీరబోయిన రాములు యాదవ్ ,గుడిపాటి సైదులు డాక్టర్ యాకానంద చారి పులుసు వెంకటనారాయణ గౌడ్ యాదగిరి వేణు తల్లాడ శ్రీను ఓరుగంటి సుభాష్ కేతిరెడ్డి లతా విజయకుమార్ రెడ్డి, డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, ఇండక్షన్ ఆఫీసర్ సతీష్




కుమార్, కోడి సంతోష్ సూర్యాపేట లైన్స్ క్లబ్ అధ్యక్షులు సుధాకర్ కుమార్, కొండల్ రెడ్డి క్లబ్ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

## ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ని కలిసిన ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు




**ఉప్పల్, జూలై 16 ( నమస్తే హైదరాబాద్ ):** మల్కాజిగిరి సర్కిల్ నుండి జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ కు బదిలీపై వచ్చి ఉప్పల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ గా రాజు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీసీ ని శాలువాతో సన్మానించినారు ఈ సందర్భంలో వారు డీసీ తో స్థానికంగా ఉన్న సమస్యలపై వివరించారు. డీసీ సమస్యలను పరిశీలించి సత్వరమే పరిష్కరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్, కార్యదర్శి గోసుల విజయ్ కుమార్, డాన్ బిక్షపతి, ఒంపు లక్ష్మణ్, కుమార్ పాల్గొన్నారు.

## లండన్ లో వైభవంగా వరంగల్ ఎన్ఆర్ఐ ఫోరం బోనాల జాతర వేడుకలు

### ప్రత్యేక ఆకర్షణగా అమ్మవారి ప్రతిష్ట పొతారజు విన్యాసాలు





**వరంగల్ జులై 16 (నమస్తే హైదరాబాద్ ):**ఈస్ట్ లండన్‌లో సంస్కృతి, భక్తి మరియు సమాజ ఉత్సవానికి మార్గదర్శిగా %-% పోచమ్మ బోనాలు 2025
ఈస్హామ్ మహాలక్ష్మి ఆలయంలో సంప్రదాయబద్ధమైన బోనాల పూజతో వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ పవిత్ర పూజను శ్రీధర్ నీలా (అధ్యక్షులు, డబ్ల్యూ ఎన్ ఎఫ్) మరియు రజిత గుండు కుటుంబం ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. తెలంగాణ లో జరుగుతున్న విధానాన్నే అనుసరిస్తూ, బోనం మోసి, దీపారాధన నిర్వహించి, అమ్మవారిని ప్రార్థించడంలో పాల్గొన్నారు.పూజ అనంతరం, భక్తులు న్యూహామ్ టౌన్ హాల్కి తరలించి, ప్రధాన ఈవెంట్ నిర్వహించారు. హాల్ మొత్తం పూజా అలంకరణలతో శోభాయమానంగా మారి, తెలంగాణ భక్తి సంప్రదాయాన్ని ప్రతిబింబించింది.ఈ వేడుకలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది అమ్మవారి విగ్రహం.చూసిన ప్రతి ఒక్కరికి భక్తిస్ఫూర్తి కలుగుతూ, అమ్మ దుర్గమ్మకు మనస్ఫూర్తిగా కోరికలు చెల్లించేందుకు ప్రేరణ కలిగింది.ఈ వేడుకకు యుకే నలుమూలలా నుండి సుమారు 2500 కి పైగా ప్రవాస కుటుంబ సభ్యులు హాజరయ్యారు.ఈ వేడుకల శుభారంభం, తేజస్ అయ్యగారు నేతృత్వంలో సంప్రదాయబద్ధంగా బోనాల పూజతో జరిగింది. వందలాది మంది భక్తులు పూజలో పాల్గొని, అమ్మవారిని ప్రార్థించి, ప్రసాదాన్ని స్వీకరించారు.
న్యూహామ్ టౌన్ హాల్ ఒక ఉత్సాహభరితమైన సాంస్కృతిక వేదికగా మారింది. భక్తి సంగీతం, డప్పుల శబ్దాలు, స్టేజిపై ప్రదర్శనలు ఇవ్వడానికి సిద్ధమవుతున్న చిన్నారుల కిలకిలలతో అంతటా ఆనందవాతావరణం నెలకొంది. ప్రత్యేక అలంకరణలు, స్పాన్సర్ స్టాళ్లు, భోజన ఏర్పాట్లు, సముదాయంలో ఉన్న ఉత్సాహంతో హాల్ మొత్తం ఉత్సవ కళను ఆవిష్కరించింది.ఈ వేడుకను అనేక ప్రముఖ అతిథులు ఘనతతో గౌరవించారు:
రైట్ హానరబుల్ స్టీఫెన్ టిమ్స్, ఎంపీ బ్రిటన్ ప్రభుత్వ సామాజిక భద్రత మరియు దివ్యాంగుల మంత్రిత్వ శాఖ మంత్రి యున్మేశ్ దేశాయ్, లండన్ అసెంబ్లీ సభ్యులు (ఈస్ట్ లండన్) మరియు పోలీస్ %డ% క్రైమ్ మంత్రిత్వ శాఖ కౌన్సిలర్ ఉదయ్ ఆరేటి, కెన్సింగ్టన్ %డ% చెల్సియా రాయల్ బరో డిప్యూటీ మేయర్ ఈ హోదాలో బాధ్యత వహించిన మొట్టమొదటి తెలుగు వ్యక్తి స్టీఫెన్ టిమ్స్ డబ్ల్యూ ఎన్ ఎఫ్ సముదాయ నిర్మాణంలో చూపిన విశేష కృషికి అభినందనలు తెలిపారు. స్థాపకుడు కిరణ్ పసునూరి మరియు అధ్యక్షుడు శ్రీధర్ నీలా నాయకత్వాన్ని ప్రశంసిస్తూ డబ్ల్యూ ఎన్ ఎఫ్ ఏర్పాటైనప్పటి నుండి నేను దీనిని క్రమంగా చూస్తున్నాను. ఇది నిస్సందేహంగా యూకేలో వారసత్వాన్ని కాపాడుతూ, బ్రిడ్జిలను నిర్మించే ఒక భక్తి పూరిత ఉత్సవం," అని అన్నారు.యున్మేశ్ దేశాయ్ టెక్నాలజీ, వైద్య, వ్యాపార రంగాల్లో యూకే కి తెలుగు ప్రజల చేసిన కృషిని వివరించారు. బ్రిటన్ అభివృద్ధిలో భారతీయ వంశావళి వృత్తిపరుల పాత్రను గుర్తించారు.ఉదయ్ ఆరేటి గత ఎనిమిదేళ్లుగా డబ్ల్యూ ఎన్ ఎఫ్ నిర్వహించిన సేవా కార్యక్రమాలను, ముఖ్యంగా అంధ పాఠశాల దత్తతను ప్రశంసించారు. తన ప్రజా జీవితంలో డబ్ల్యూ ఎన్ ఎఫ్ కి ఎల్లప్పుడూ మద్దతుగా ఉండేందుకు హామీ ఇచ్చారు.
నిబద్ధతతో నడిపిన టీం
ఈ వేడుక విజయవంతంగా జరిగేందుకు, రమణ సధినేని %-% ఉపాధ్యక్షుడు, జయంత్ వడ్డిరాజు %-% ఉపాధ్యక్షుడు, డబ్ల్యూ ఎన్ ఎఫ్ %డ% పోతురాజు సమాఖ్య బాధ్యతప్రవీణ్ బిట్లా %-% జాయింట్ కార్యదర్శి కల్చరల్ సెక్రటరీ
,కల్పనా గై %-% సాంస్కృతిక కార్యదర్శి/ మీడియా కో ఆర్డినేషన్ మేరీ ఈగ %-% కోశాగారమ సాయి కిరణ్ (స్కాట్‌లాండ్) %-% లాజిస్టిక్స్ %డ% ఆపరేషన్స్ వంశీ మునిగంటి- మీడియా కో ఆర్డినేషన్ భాస్కర్ పిట్టాలా, మధు, నాగ ప్రశాంతి తదితర కోర్ టీం సభ్యులు మరియు సీనియర్ వాలంటీర్లు పూర్తి సమర్పణతో ఈ వేడుక విజయవంతం చేశారు.

## ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



**ఉప్పల్ జూలై 16 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ సర్కిల్-2 డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన గోధుమల రాజు ను బుధవారం కాంగ్రెస్ పార్టీ స్టేట్ యూత్ కాంగ్రెస్ మాజీ జనరల్ సెక్రెటరీ గడ్డం రవికుమార్ , రామంతాపూర్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ తవిడ బోయిన గిరిబాబు లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలి

ప్రభుత్వ పాఠ శాలల్లోని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని కలెక్టర్ కుమార్‌దీపక్ సూచించారు. బుధవారం చెన్నూరు మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలను సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, తాగునీరు, వంటశాల, భోజనశాల, వసతి గృహంలోని వసతులు, పడకలు, మూత్రశాలలు, గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజా కూరగా యలు, నాణ్య మైన నిత్యావసర సరుకులను వినియోగించాలన్నారు. శుద్ధమైన తాగునీటిని విద్యార్థులకు అందించాలన్నారు.

## సీడ్ పత్తి కొనుగోలుపై ఆంక్షలు సరికాదు

విత్తన పత్తిని ఎకరాకు రెండు క్వింటాళ్లు మాత్ర మే కొనుగోలు చేస్తామని ఆంక్షలు విధించడం సరికాదని జోగులాంబ గద్వాల జిల్లా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్ అన్నారు. ఆర్గనైజర్లు ఆ నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాల ని డిమాండ్ చేశారు. బుధవారం గద్వాల పట్టణంలోని సమితి కార్యాలయంలో విత్తన పత్తి సాగు రైతు లతో అత్యసర సమావేశం నిర్వహించిన అనంతరం రంజిత్‌కుమార్ విలేకరులతో మాట్లాడా రు. ఆర్గనైజర్ల మోసపూరిత ఆంక్షలకు వ్యతిరేకంగా రైతులు అయిజ మండలంలో ఆందోళన చేస్తున్న సందర్భంగా అక్కడి వచ్చిన అధికారులు కలెక్టర్‌తో మాట్లాడి రైతులు, ఆర్గనై జర్లతో కలెక్టర్‌తో సమావేశం ఏర్పాటుకు నిర్ణ యించడం స్వాగతార్హమన్నారు.

## మియాపూర్ శ్రీ కనకదుర్గా కాళీ మాతా ఆలయంలో అంగరంగ వైభవంగా శాకాంబరీ ఉత్సవం..

### కన్నుల పండుగలా వేడుకలు... వందలాది భక్తుల సందర్శన..



**నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ :** మియాపూర్ డివిజన్ బస్ బాడీ సమీపంలోని శ్రీ కనకదుర్గా కాళీమాతా ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు మాన్య సందీప్ మహరాజ్ ఆధ్వర్యంలో కనక దుర్గా కాళీ మాతా ఆలయ కమిటీ అధ్యక్షులు బండారు వినయ్ రాజ్ ముదిరాజ్, బండారు మోహన్ ముదిరాజ్, జనరల్ సెక్రటరీ లు బి.ఎస్.ఎన్ సాయి యాదవ్, శ్రావణ్ నాయుడు ఉపాధ్యక్షులు గుండె దయానంద్ ముదిరాజ్ తదితరుల ఆధ్వర్యంలో శాకాంబరీ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. మునుపెన్నడూ లేని విధంగా అమ్మ వారి శాకాంబరీ ఉత్సవం ను అంగరంగా వైభవం గా కన్నుల పండుగ ల నూతన ఆలయ కమిటి సభ్యులు భక్తి శ్రద్ధలతో అమ్మ వారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండారు మోహన్ ముదిరాజ్, బిజెపి మియాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, చందు, పట్టాభిరామ్, శ్రీకాంత్, సురేష్, వంశీ , నవీన్, సాయి, అనోక్, ఇంద్రనీల్, మనోజ్, నాని పంతులు తదితరులతో పాటుగా పెద్ద ఎత్తున భక్త మహాశయులు పాల్గొన్నారు

# ఏ.కే.యూ బి.ఎడ్ మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం పరిధిలో గల 110 బి.ఎడ్ కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరం లో మొదటి సంవత్సరం, మొదటి సెమిస్టర్ పరీక్షలు వ్రాసిన విద్యార్థుల ఫలితాలను ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి సూచనల మేరకు ఏకేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు బుధవారం సాయంత్రం లాంచనంగా విడుదల చేశారు. ఈ పరీక్షలకు గాను మొత్తం 11,331మంది విద్యార్థులు నమోదు కాగా, వారిలో 10481మంది విద్యార్థులు మాత్రమే పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో మొత్తం 10394 మంది విద్యార్థులు పాసైనట్లు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు విలేకర్లకు తెలియ జేశారు. అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఏ.కే.యూ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్టార్ ప్రొఫెసర్ బి.హరిబాబు, ఏ.కే.యూ.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. నిర్మలా మణి, సి.ఈ ప్రొఫెసర్ జి. సోమ శేఖర, పూర్వపు సి.ఈ, ప్రస్తుత సిడిసి డీన్ డాక్టర్ కే.వి.ఎన్.రాజు తదితరులు హృదయ పూర్వకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పీ.జీ. కో ఆర్డినేటర్ (నాన్ కాన్ఫిడెన్సియల్ విభాగం) డాక్టర్ ఆర్. శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# మంచినీటి సరఫరా నిలిపివేత

**నమస్తే హైదరాబాద్ :** రెండు మండలం లోని సుమారు 48 గ్రామాలకు తాగునీటి సరఫరా చేసే రాళ్లపాడు రోళ్ళపాడు భారీ మంచినీటి పథకం కు చెందిన ట్రీట్మెంట్ ప్లాంట్ ను సిబ్బంది బుధవారం నుండి శుభ్రం చేస్తూ ఉన్నారు.దీంతో ఈ పథకం నుండి నీటి సరఫరాను నిలిపివేశారు.ఉదయం 10 గంటల నుండి ఈ పథకం నిర్వాహకులు అడపా రంగయ్య,గాలంకి ప్రసాద్ సిబ్బంది పెంట్రాల సమీపంలోని చీమలపెంట రోడ్డు లో ఉన్న ఈ పథకం ప్లాంట్లోని బురదను,పాచిని పైపుల ద్వారా సెప్టిక్ ట్యాంకులోకి లోడు చేసి బయటకు తీస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలు నుండి ఈ ప్లాంట్ ను శుభ్రం చేయకపోవడం వల్ల భారీగా బురద,పాచి పేరుకుపోయింది. దీనివల్ల రక్షిత మంచినీటి పథకం నుండి గ్రామాలకు సరఫరా అవుతున్న నీరు కలుస్తామవుతూ రావడం వల్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు.దీంతో ఉన్నతాధికారులు స్పందించి ప్లాంటును శుభ్రం చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో వెంటనే పనులు ప్రారంభించారు.ప్లాంట్ ను గురువారం మధ్యాహ్నం వరకు శుభ్రం చేస్తారని ఈ పథకం ఏఈ సిహెచ్ రాజశేఖర్ చెప్పారు.అదే రోజు సాయంత్రం నుండి ఈ పథకం ద్వారా నీటిని పున వృద్ధిస్తామని ఆయన తెలిపారు.



# ఘనంగా రామంతాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ పుట్టినరోజు వేడుకలు





**ఉప్పల్, జూలై 16 ( నమస్తే హైదరాబాద్ ):** ముదిరాజ్ సంక్షేమ సంఘం రామంతపూర్ అధ్యక్షుడు బుర్ర మహేందర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తిపని సంపత్ , భాను ప్రకాష్ రెడ్డి , ముత్తినేని జగదీష్ , వెంపటి శీను, కే లక్ష్మణ్ , డి రాజ్పాల్ , శ్రీశైలం , సంతోష్ , మురళి మోహన్, ఎస్ మల్లేష్ యాదవ్ , బండారి శ్రీనివాస్ , నాగరాజ్ సింగ్, అలివేలు , అనురాధ , అనిల్ తదితరులు పాల్గొని మహేందర్ ముదిరాజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిక్షణం ప్రజల సేవలో ఉంటూ బీసీల ఐక్యత కోసం కృషి చేస్తున్న మహేందర్ కు అభినందనలు తెలిపారు. జ్యోతిరావు పూలే సేవా సంఘం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# భవాని నగర్ బాక్స్ డ్రైన్ సమస్యను పరిష్కరించండి : నెమలి అనిల్ కుమార్

### కాప్రా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ నాగేందర్ కి వినతి పత్రం అందజేత



**ఉప్పల్, జూలై 16 ( నమస్తే హైదరాబాద్ ):** మల్లాపూర్ డివిజన్ లోని భవాని నగర్ కాలనీలో ఇటీవలే నిర్వహించిన "బస్తీ బాట" కార్యక్రమంలో భాగంగా వచ్చిన సమస్యల్లో ప్రధానంగా ఉన్న బాక్స్ డ్రైన్ నిర్మాణం కోసం గత ప్రభుత్వంలో సుమారు 73 లక్షలు మంజూరు అయినట్లు రెండు సంవత్సరాల క్రితం గత ప్రభుత్వ నాయకులు, అధికారుల సమక్షంలో 10-08-2023 రోజున శిలాఫలకం కూడా ఏర్పాటు చేసి బాక్స్ డ్రైన్ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించినప్పటి నుండి ఒక్క రూపాయి పని కూడా జరగలేదని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఈ. ఈ. నాగేందర్ కి వివరించారు,ఈ సందర్బంగా ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు అతిత్వరలో పనులను ప్రారంభించి బాక్స్ డ్రైన్ సమస్యని పరిష్కరించాలని కోరుతూ ఈ. ఈ. నాగేందర్ కి వినతి పత్రాన్ని అందచేశారు,ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాంద్ర శ్రీకాంత్ రెడ్డి ,సంయుక్త కార్యదర్శి వి.శ్రీనివాస్ ,భవాని నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నిర్మల దేవి ,మల్లాపూర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వంగవీటి ప్రిన్కు ,శ్రవణ్ గౌడ్ లు పాల్గొన్నారు.

# రామంతాపూర్ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి రూ.40 లక్షల నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం



-సహకరించిన మందుముల పరమేశ్వర్‌రెడ్డి

**ఉప్పల్, జూలై 16 ( నమస్తే హైదరాబాద్ ):**
రాష్ట్ర ప్రభుత్వం రామంతాపూర్‌లోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి ఏకంగా రూ.40 లక్షల నిధులను మంజూరు చేసింది. అందుకు సంబంధించిన ఆలయాల పునర్నిర్మాణం/పునరుద్ధరణకు నిధులతో పాటు పరిపాలన అనుమతులు సైతం మంజూరు అయ్యాయి. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆలయ నిర్మాణ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ల దృష్టికి తీసుకెళ్లారు. వారిద్దరి ఆమోదంతో ఆలయానికి రూ.40 లక్షల నిధులను రాబట్టారు.


రామంతాపూర్‌లోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణం/పునరుద్ధరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధుల మంజూరు పత్రాన్ని పరమేశ్వర్‌రెడ్డి బుధవారం ఆలయ నిర్వాహకులకు అందచేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి కొండా సురేఖ, మందుముల పరమేశ్వర్‌రెడ్డి లకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

కార్యక్రమంలో రామంతాపూర్ మల్లికార్జున స్వామి ఆలయ ఈఓ. సురేందర్ ,దేవాలయ ఛైర్మెన్ నామ్ రాజీ రెడ్డి ,దేవాలయ ప్రధాన అర్చకులు శేఖర్ బాబు శర్మ,సతీష్ గౌడ్,జంగయ్య,శోభ,లింగంపల్లి రామకృష్ణ ,యాదగిరి బాబు రావు,పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్ లో 59 లక్షల రూపాయల తో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

### -అభివృద్ధిలో నంబర్ -1 చిల్కానగర్ డివిజన్ : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

### -ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బండారి - కార్పొరేటర్ బన్నాల



**ఉప్పల్, జూలై 16 ( నమస్తే హైదరాబాద్ ):** చిల్కానగర్ డివిజన్ లో వివిధ కాలనీలు, బస్తీలలో సుమారు 59 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లో సుమారు 95 కోట్ల నిధులతో గత నాలుగున్నర సంవత్సరాలలో అభివృద్ధి పనులు చేపట్టామని ఇంకా చేయవలసిన పనులు ఉన్నాయని వాటిని కూడా దశలవారీగా పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.కార్పొరేటర్ గీతా మాట్లాడుతూ జిహెచ్ఎంసి డివిజన్ ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని కొన్ని కాలనీలలో, బస్తీలలో సివరేజ్ కొత్త లైన్లు వేయాల్సిన అవసరం ఉన్నదని దానివల్ల కొన్ని సీసీ రోడ్ల పనులు జాప్యం అవుతున్నాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కి నిధుల విషయంలో పెద్ద ఎత్తున సహకరిస్తున్నారని వారికి చిలుకానగర్ డివిజన్ ప్రజల తరఫున మా తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మిగతా కాలనీలలో మరియు బస్తీలలో పెండింగ్లో ఉన్న అన్ని పనులను దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. బుధవారం

బీరప్ప గడ్డ, శ్రీనగర్ కాలనీ, ధర్మపురి కాలనీ, బ్యాంక్ కాలనీ ,న్యూ రామ్ నగర్ కాలనీ , కుమ్మరి కుంట తదితర కాలనీలో సీసీ రోడ్లు స్ట్రామ్ వాటర్ డ్రై పైప్ లైన్ పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో డి.ఈ. వెన్నెల గౌడ్ , ఏ.ఈ. రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు , మహిళా నాయకురాళ్లు ,పలు కాలనీల బీరప్ప గడ్డ, శ్రీనగర్ కాలనీ, ధర్మపురి కాలనీ, బ్యాంక్ కాలనీ ,న్యూ రామ్ నగర్ కాలనీ , కుమ్మరి కుంట . అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నారపల్లి కారిడార్ పనులు దసరా వరకు పూర్తి చేస్తాం

-ఉప్పల్ ఫ్లైఓవర్ పై ప్రత్యేక శ్రద్ధ
-ఆర్థిక వనరులతో ఫ్లైఓవర్ నిర్మాణంలో ఆలస్యం
-తమ ప్రభుత్వ హయాంలో శరవేగంగా ఉప్పల్ ఫ్లైఓవర్ పనులు
రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**ఉప్పల్, జూలై 16 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నారపల్లి వరకు 8 కిలోమీటర్ల మేరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పేనులు శరవేగంగా జరుగుతున్నాయని దసరా నాటికి పూర్తి చేస్తామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ప్రభుత్వం బీర్ల ఐలయ్య, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లతో కలిసి ఫ్లైఓవర్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట భువనగిరి వరంగల్ హైవేపై దాదాపు 8 సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఫ్లైఓవర్ పనులు ఆర్థిక వనరులు, ఇతర కారణాల వల్ల తీవ్ర జాప్యం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం రాగానే ఫ్లైఓవర్ పై ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర మంత్రి నితిన్ ఘట్కారితో సైతం చర్చలు జరిపి పనుల్లో వేగం పెంచామన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మొన్నటి వరకు పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ ను సైతం మార్చి కొత్తవారికి పనులు అప్పగించామని.. ప్రత్యేక శ్రద్ధతో పనుల్లో వేదాన్ని పెంచి పరితగతిన పూర్తి చేస్తామన్నారు. నగరంలో పివి ఎక్స్ప్రెస్ హైవే తర్వాత అతిపెద్ద ఫ్లైఓవర్ గా పేరున్న ఉప్పల్ ఫ్లైఓవర్ అన్నారు. వచ్చే దసరా నాటికి ఫ్లైఓవర్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్. ఈ. ధర్మారెడ్డి, ఈ. ఈ. రామకృష్ణారెడ్డి బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

## మన ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రతి పేదవాళ్లు అందుకుంటున్నారు






**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రంలోని అక్షర గార్డెన్ లో ప్రభుత్వ పథకాల్లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పట్టాలను లబ్ధిదారులకు చేతుల మీదుగా పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంపికైన నిరుపేద కుటుంబాలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రభుత్వ మంజూరు పత్రాలు పంపిణీ చేయడం లబ్ధిదారులకు సంతోషకరమన్నారు ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితంగా, ప్రజా ఉద్దేశ్యానికి అనుగుణంగా సాగింది
ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఇల్లు అన్నది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక ప్రధానమైన అవసరం. ఇది కేవలం గృహం కాదు ప్రతి కుటుంబానికి ఆత్మగౌరవాన్ని తీసుకొచ్చే ఆశ్రయం. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశంలో నిరుపేద కుటుంబాలకు ఇంటి కలను నెరవేర్చే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని మళ్లీ ప్రారంభించింది. బుధవారం మంజూరు అయిన పట్టాల వల్ల ఎంతోమంది కుటుంబాలకు ఆశా కిరణం కనిపించనుంది.
అలాగే లబ్ధిదారులు పక్కా ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందించే సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంటి నిర్మాణంలో పారదర్శకత, నాణ్యత కచ్చితంగా పాటించాలన్నారు. ఇది ఒక చారిత్రక దశగా చెప్పవచ్చు. ప్రభుత్వ నిధులు నిజంగా అర్హులైన వారికి చేరేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి లబ్ధిదారుడూ తమ హక్కుగా మంజూరైన ఇల్లు నిర్మించుకునే వరకు అధికారులు పర్యవేక్షణ కొనసాగిస్తారు, ఈ కార్యక్రమంలో, మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు, మండల ఎంపీడీవో సురేష్ కుమార్,ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం కనిపించగా, తమ జీవితంలో కొత్త దశకు ఇది నాంది అని ఆనందం వ్యక్తం చేశారు.

# ఘట్కేసర్ మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ లో ఎన్నికలు

## అధ్యక్షుడుగా బొక్క శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తాల్కారాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు



**ఘట్కేసర్ జూలై 16 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఎన్నికలు సీనియర్ ఫోటో గ్రాఫర్ గ్యన్ కుమార్, వెంకటేష్ ముదిరాజ్, ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.
అధ్యక్షునిగా బొక్క శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తాల్కారాములు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్ గా ప్రవీణ్ కుమార్, ఆర్గనైజర్లుగా రాజు ప్రవీణ్ మెంబర్స్ గా శ్రీకాంత్ కుందన్ సాయి ముఖ్య సలహాదారుగా సీనియర్ ఫోటోగ్రాఫర్ చిత్రం రావు, సారా అంజి, ఎన్నుకోబడ్డారు.
అధ్యక్షుడు శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి సమస్య ఉన్న వాటిని దృష్టికి తీసుకువచ్చినట్లయితే వాటి పరిష్కరించడానికి తమ సాయి శక్తుల కృషి చేస్తామని, అందరి సలహాలు సూచనలు తీసుకుని ముందుకు వెళ్దామని, చిన్న పెద్ద తేడా లేకుండా యూనియన్ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ అధ్యక్షుడు మడిపడి నరేష్, వెంకటేష్ మాజీ ప్రధాన కార్యదర్శి ఏవి రెడ్డి మడిపడి ఆంజనేయులు వినోద్ ఏళ్ల బాలరాజు ఎర్రోళ్ల మురళి గుమ్మడి శివకుమార్ ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్లు డ్రోన్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# ఘనంగా రామిశెట్టి జన్మదిన వేడుకలు



**నమస్తే హైదరాబాద్ :** ఘనంగా రామిశెట్టి జన్మదిన వేడుకలు మంచితననానికి మారుపేరు. మానవత్వానికి మరో పేరు అయినటువంటి నిరంతర సేవ తత్పరులు స్నేహశీలి మృదుస్వభావి,, పేదలపాలిటీ పెన్నిధి ఏ కష్టం వచ్చినా ముందుండే నాయకులు అందరి ఆత్మీయుడు ముదినేపల్లి మండల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఏం.పీ.పీ. రామిశెట్టి సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా ముదినేపల్లి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదినేపల్లి మండల మరియు అన్ని గ్రామాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, సత్యనారాయణ అభిమానులు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా రామిశెట్టి సత్యనారాయణకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు రామిశెట్టి సత్యనారాయణ దైవదర్శనానికి వెళ్లినప్పటికీ. ఆయన కార్యాలయం వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున జన్మదిన శుభాకాంక్షలును చరవాణి ద్వారా ఎంపీపీకి తెలియజేశారు అనంతరం పేదలకు, పారిశుద్ధ్య కార్మికులకు, వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేసి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు

# ప్రతి కుటుంబాన్ని బంగారు కుటుంబం చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయం!

## ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వెల్లడి





**నమస్తే హైదరాబాద్ :** ,ప్రతి కుటుంబాన్ని బంగారు కుటుంబం చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ లక్ష్యం దిశగా అడుగులు వేయిస్తున్నారని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఆర్డీవో కార్యాలయంలో స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమం పై ఆర్డీవో, ఇతర అధికారులతో కలిసి సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో దారిద్ర రేఖకు దిగువన దాదాపు 9000 కుటుంబాలు ఉన్నాయని గుర్తించడం జరిగిందని తెలిపారు. ఆ కుటుంబాలను ఆదుకునేందుకే పీ ఫోర్ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కావలిని ఏ విధంగా అభివృద్ధి చేయాలి, 2047వ సంవత్సరానికి కావలి ఏ విధంగా ఉండాలనే విధానాలపై డాక్యుమెంట్ తయారు చేసుకోవడం, ఆ విధంగా ప్రణాళికలు రూపొందించు కోవడం కోసం ఈ సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు పి4 పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, ప్రభుత్వం, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దేశంలో మొట్టమొదటి పి ఫోర్ కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కావలి నియోజకవర్గంలో దాదాపు 9000 కుటుంబాలు దారిద్ర దిగువరేఖన ఉన్నందువల్ల, మరీ చాలా పేదరికాన్ని అనుభవిస్తున్నందువల్ల వాళ్ళందరినీ కూడా ధనవంతులు చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం అని తెలిపారు. ఆయా గ్రామాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించిన వారు ఈ కుటుంబాలను దత్తత తీసుకోవడం జరుగుతుందని, వారికి అవసరమైన అన్ని సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పేద కుటుంబాన్ని బంగారు కుటుంబం గా మారుస్తామని తెలిపారు. ఎవరికైతే ఆర్థిక స్తోమత ఉందో వారు ఒక కుటుంబాన్ని దత్తత తీసుకుని, ఆ కుటుంబానికి అండగా ఉండగలిగితే నిజంగా మన జీవితానికి ధన్యత ఉంటుందన్నారు. దేవుడి గుడికి దానం చేయడం కంటే మానవుడి జీవితాన్ని బాగుపరచగలిగితే అదే దేవుడు హర్షించే నిజమైన విషయమని, కాబట్టి ప్రజలందరూ మానవ సేవకు అంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సన్నీ వంశీ కృష్ణ, ఎంపిడిఓ శ్రీదేవి, నియోజకవర్గంలోని తహసీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు, హౌసింగ్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు, ఎంపీడివోలు, ఉద్యానవన శాఖ అధికారులు, పశు సంవర్ధక శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శిలు, మున్సిపల్ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 75 తాళ్లూరు పీఎం శ్రీ హైస్కూల్లో ఎన్. సి. సి సెలక్షన్స్









**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడు మండల పరిధి 75త్యాళ్ళూరు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2025-26 విద్యా సంవత్సరానికి విద్యార్థులకు ఎన్.సి.సి జె.డబ్ల్యు అండ్ జేడీ ఎంపికలు మంగళవారం పాఠశాల ఆవరణలో గుంటూరు 25(ఎ) బి.ఎన్ ఎన్.సి.సి యూనిట్ వారు చేపట్టారు. దీనిలో 50 మంది విద్యార్థులు పాల్గొనగా 26 మంది ఎంపికైనట్లు స్కూల్ ఎన్.సి.సి ఆఫీసర్ షేక్ నాగులు మీరా తెలిపారు. ఈ ఎంపిక కార్యక్రమంలో హవల్దార్ ఎస్.కె సైదా, సుబేదార్ బహాదూర్ సింగ్ లు పాల్గొన్నారు. దేశంలోని యువతను క్రమశిక్షణ, దేశభక్తి గల పౌరులుగా అభివృద్ధి చేయడంలో ఎన్.సి.సి ప్రముఖ పాత్ర పోషిస్తుందని, ఇది పూర్తి చేసిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు వీరికి సహకారం అందించారు.

## కళ్ళజోళ్ళు పంపిణీ చేసిన గంగారావు



**నమస్తే హైదరాబాద్ :** ఇటీవల బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం గ్రామంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆదేశాలతో నిర్వహించిన వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి ఉచిత కళ్ళజోళ్లను బెల్లంకొండ బీసీ సెల్ అధ్యక్షులు గంగారావు చేతుల మీదగా బుధవారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా గంగారావు మాట్లాడుతూ హాస్పటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు

## ఇంటింటికి సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్న గంగారావు




**నమస్తే హైదరాబాద్ :** కూటమి ప్రభుత్వం అట్టహాసంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో బెల్లంకొండ బీసీ సెల్ అధ్యక్షులు గుజ్జ గంగారావు బుధవారం చంద్రాజుపాలెం గ్రామంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కూటమి చేపట్టిన అభివృద్ధి సంక్షేమం ప్రజలకు వివరించారు రోజుల్లో మరింత సంక్షేమం చంద్రన్న లోకేష్ బాబు పవన్ కళ్యాణ్ అందించనున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఓర్సు ఆనంద్, ఏసు పదం, వెంకటగిరి, సతీష్ లక్ష్మయ్య, మణికంఠు , మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు

## బాబు స్యూ రిటీ మోసం గ్యారెంటీ

**నమస్తే హైదరాబాద్ :** లింగసముద్రంమండల కేంద్రమైన వైయస్సార్సీపి కార్యాలయంలో బాబు స్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంకు మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ బుధవారం హాజర అయ్యారు.సూపర్ సిక్స్ అంటూ చంద్రబాబు నాయుడు చేసిన అబద్ధపు హామీలు ఇచ్చి చేసిన మోసాన్ని అందరికీ వివరించారు.

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పాలనను ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.



## బోరింగ్ కు మరమ్మత్తులు



**నమస్తే హైదరాబాద్ :**కొండి కందుకూరు గౌతమ్ నగర్ లోని బోరింగుకు సోమవారం మరమ్మత్తులు నిర్వహించారు. గ్రామ ప్రజల పిలుపుమేరకు కందుకూరు ఎంపీడీవో రత్నజ్యోతి ఈరోజు మరమ్మతులను బోరింగ్ టెక్నీషియన్ నారపరెడ్డి ద్వారా హుటా హుటిన గ్రామానికి వచ్చి బోరింగ్ నకు మరమ్మత్తులు నిర్వహించి,గ్రామ ప్రజల ఇబ్బందులను తొలగించారు. ఈ సందర్భంగా గౌతమ్ నగర్ గ్రామ ప్రజలు ఎంపీడీవో రత్నజ్యోతి, బోరింగ్ టెక్నీషియన్ నారపరెడ్డిలకు అభినందనలనుతెలియజేశారు.

## పత్రికలలో తప్పుడు వార్తలు రాయిస్తే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం తప్పదు







### బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు

**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్, కోతి ప్రవీణ్, గొడుగు మల్లికార్జున్,మండల ప్రధాన కార్యదర్శి చింత రవి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఓ దినపత్రికలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి మరికొంతమంది బిఆర్ఎస్ పార్టీ నాయకులపై తప్పుడు వార్తలు రాయిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఇది మంచి పద్ధతి కాదని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. అసలు బిఆర్ఎస్ పార్టీ మీద ఎందుకు అంత కోపం చెప్పాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ మీద ఏనాడు ఒక్కరోజు కూడా మాట్లాడలేదనీ అనవసరంగా బిఆర్ఎస్ పార్టీ నాయకుల పైన అక్రమంగా కేసులు పెడితే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీకి హెచ్చరిస్తున్నాం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు దేవరుప్పుల మండల వ్యాప్తంగా బి ఆర్ ఎస్ పార్టీ కోసం ఒక సైనికులుగా పార్టీ కోసం సేవలు చేస్తున్నామని ఒక దిన పత్రిక దొంగ వార్తలు రాస్తే యజమానానికి తగిన గుణపాఠం తప్పదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి మీద దృష్టి పెట్టండి. అంతేగాని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు సుందర్ రామ్ రెడ్డి మీద మా బిఆర్ఎస్ పార్టీ నాయకుల పైన మరోసారి తప్పుడు వార్తలు రాయిస్తే తగిన మూల్యం తప్పదని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ కోసం అందరం కలిసి పనిచేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుల కోసం నీళ్లు ఇవ్వలేదని. పంట పొలాలు ఎండిపోతున్నాయని ప్రజలపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, మండల అధికారి ప్రతినిధి హనుమంతు,బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, మండల యూత్ అధ్యక్షుడు బానోతు నవీన్ నాయక్, వంగ అర్జున్,జోగు సోమనర్సయ్య, కోతాటి నరసింహులు, కారు పోతుల యాదగిరి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు,పురుగులు మందు షాపులు పై విజిలెన్స్ టీమ్ తనిఖీలు.





**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా,దుర్గి మండలం లోనీ దుర్గి గ్రామంలో విత్తనాలు, ఎరువులు,పురుగు మందుల షాప్స్ నందు వ్యవసాయ కమీషనర్ శ్రీ డిల్లీరావు ఆదేశాల మేరకు విజిలెన్స్ టీమ్ ఆకస్మిత తనిఖీ నిర్వహించిన్నారు.ఈ కార్యక్రమం లో భాగంగా షాప్స్ మరియు ఎరువుల గోడౌన్ లను తనిఖీ చేయగా అన్ని రికార్డ్స్ సరిగ్గా వున్నాయి.అని తెలియజేసారు.పత్రిక ప్రతినిధులతో మాట్లాడుతూ దుర్గి మండలంలోని రైతులు అందరు తాము కొన్న విత్తనములు మరియు పురుగు మందుల బిల్లును పంట అయిపోయే కాలం వరకు జాగ్రత్తగా భద్ర పరుచుకోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కె. కన్నయ్య,ఏడిఏ, ఎన్.ఎస్.ఎస్ అపర్ణ సీఐ విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్మెంట్,వేణుగోపాల్, వ్యవసాయ అధికారి, క్రోసూరు మరియు దుర్గి మండల వ్యవసాయ అధికారి వై.అమీర్ రెడ్డి పాల్గొన్నారు.

## 40 ఏళ్ల దళిత ఉద్యమం కార్యాచరణ పై జూలై 17న చీరాలలో జరుగు సదస్సును జయప్రదం చేయండి

**నమస్తే హైదరాబాద్ :** కారంచేడు 40 ఏళ్ల దళిత ఉద్యమం నేడు చీరాలలో జరుగు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జూలియన్ విజ్ఞప్తి చేశారు. బుధవారం చీరాల దళిత మహాసభ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాచవరం జూలియన్ మాట్లాడుతూ కారంచేడు దళిత మారణకాండ జరిగి 40 అయిన సందర్భంగా చీరాలలో దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆధ్వర్యంలో దళిత నాయకుల ఆత్మీయ సదస్సు జరుగుతుందన్నారు. కారంచేడు మారణకాండ నుండి ఏర్పడిన దళిత ఉద్యమం దేశవ్యాప్తంగా దళితులకు ఆత్మ గౌరవం పోరాటాలను నేర్పిందన్నారు. అంబేద్కర్ ఎజెండాగా ప్రారంభమైన దళిత ఉద్యమం అన్ని అగ్రకుల రాజకీయ పార్టీల ఎజెండా లో అంబేద్కర్ తప్పనిసరి అయ్యేటట్లు చేసిందన్నారు. దళిత ఉద్యమం నుండి కులాన్ని చెప్పుకోవటానికి సిగ్గుపడే ఎస్సీ ,ఎస్టీ, బీసీలు కుల సంఘాలను ఏర్పాటు చేసుకున్నారన్నారు. మనువాద బిజెపి లాంటి పార్టీలు కూడా దళిత మోర్చా కమ్యూనిస్టు పార్టీలు కుల వివక్ష నక్సలైట్ పార్టీలు నిర్మూలన అంటూ సంఘాలు పెట్టుకున్నారన్నారు. దేశవ్యాప్తంగా దళితులను ఐక్యం చేసి దళితుల జీవన విధానంలో రాజకీయ ప్రాముఖ్యతను పెంచింది కారంచేడు ఉద్యమం అన్నారు. కారంచేడు ఉద్యమానికి జులై 17తో 40 ఏళ్లు నిండిన సందర్భంగా చీరాల కారంచేడు మృతవీరుల నివాళి కార్యక్రమం చీరాల విజయనగరం కాలనీలో ఉదయం 9 గంటలకు జరుగుతుందన్నారు. తదానంతరం రాష్ట్రవ్యాప్తంగా దళిత నాయకులు చీరాల ఎమ్మార్వో కార్యాలయ ఆవరణలోని ఎన్జీవో హోమ్ నందు మధ్యాహ్నం రెండు గంటల నుండి దళిత ఉద్యమ భవిష్యత్తు కార్యచరణ పై సదస్సు జరుగుతుందన్నారు. కావున ఈ రెండు కార్యక్రమాలను జయప్రదం చేయవలసినదిగా దళిత ఉద్యమ నాయకులకు దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జూలియన్ విజ్ఞప్తి చేశారు.




## భరత్ చందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాజ్ గౌడ్



**నమస్తే హైదరాబాద్, జులై 16 (మహబూబాబాద్):** మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డిని, నెల్లికుదురు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుమాండ్ల రాజ్ గౌడ్, హైదరాబాద్ లోని తన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిచేసారు. ప్రజా సంక్షేమవే ముఖ్యంగా జీవితాన్ని పార్టీకి అంకితం చేసి, ప్రజల బాగోగులు కోసం పాటుపడుతున్న ఉన్నత మైనటువంటి నాయకులు జిన్నరెడ్డి భరత్ చందర్ రెడ్డి అని, ఆయన అందరికీ ఆదర్శంగా నిలిచే వ్యక్తి అని రాజ్ గౌడ్ కొనియాడారు.



# చీరాల మున్సిపల్ చైర్మన్ గా మించాల సాంబశివరావు ఎన్నిక

## -ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీ, ఎమ్మెల్యే





**నమస్తే హైదరాబాద్ :** చీరాల మున్సిపల్ నూతన చైర్మన్ గా మీంచాల సాంబశివరావు ఎన్నికయ్యారు. బుధవారం చీరాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో జరిగిన ఎన్నికలలో బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ చీరాల మున్సిపల్ చైర్ పర్సన్ గా 19 వ వార్డ్ కౌన్సిలర్ మించాల సాంబశివరావు పేరు ప్రతిపాదించగా, స్థానిక శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య బలపరిచారు. కౌన్సిల్ నుండి 26వ వార్డ్ కౌన్సిలర్ ఉప్పులేటి శోభనా రెడ్డి ప్రతిపాదన చేశారు. 33 మంది కౌన్సిలర్లకు గాను మాజీ చైర్మన్ జంజనం శ్రీనివాస రావు, కాంగ్రెస్ పార్టీ మద్దతుదారు
22 వ వార్డ్ కౌన్సిలర్ గాజుల ప్రశాంతి, వైసీపీ మద్దతుదారు 28 వ వార్డ్ కౌన్సిలర్ కీర్తి వెంకటరావు కౌన్సిల్ సమావేశానికి హాజరు కాలేదు. తెలుగుదేశం కాంగ్రెస్ మద్దతుదారులైన 24 మంది కౌన్సిలర్ల మద్దతుకు తోడు ఎంపీ, ఎమ్మెల్యే ఓట్లు కలుపుకొని 26 ఓట్లతో మించాల సాంబశివరావు చైర్మన్ గా ఎన్నికయ్యారు.
కౌన్సిల్ లో పాల్గొన్న వైసీపీ మద్దతుదారులైన ఆరుగురు కౌన్సిలర్లు నేను చాలా సాంబశివరావు అభ్యర్థిత్వాన్ని తిరస్కరించారు. చైర్మన్ పీఠం కోసం ఎన్నో ఆశలు పెట్టుకున్న పొత్తూరి సుబ్బయ్య ఈసారి కూడా చైర్మన్ పదవి దక్కకపోవడంతో అసహనంతో కౌన్సిల్ సమావేశం నుండి బయటకు వెళ్ళిపోయారు. చీరాల నూతన మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన మించాల సాంబశివరావు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన జిల్లా రెవిన్యూ అధికారి గంగాధర్ గౌడ్ నుండి నియామక పత్రాన్ని అందుకున్నారు.



# భారీగా అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**నమస్తే హైదరాబాద్ :** దర్శి పట్టణం లోని కురిచేడు రోడ్డులో మంగళవారం 706 రేషన్ బియ్యం బస్తాలను ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టుకున్నారు.బి పక్క సమాచారంతో ఓ మిల్లు లో అక్రమంగా నిలవ ఉంచిన 706 బస్తాలను అధికారులు స్వాధీనం చేసుకొని పట్టుబడ్డ రేషన్ బియ్యాన్ని దోనకొండ కు తరలించి అక్రమంగా రేషన్ బియ్యం నిలువ ఉంచిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు..

# రామిరెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం

## సంతాప సభలో సిపిఐ నాయకులు



**నమస్తే హైదరాబాద్ :** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో బుధవారం సిపిఐ మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్ ఆధ్వర్యంలో సిపిఐ నాయకులతో కలిసి సంతాప సభ నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ రామి రెడ్డి సీపీఐకి ఆకర్షితులై 1976 సంవత్సరంలో పార్టీ సభ్యత్వం స్వీకరించి పార్టీలో చేరారు. అప్పటినుంచి పార్టీ చేపట్టే కార్యక్రమాలలో చురు గ్గా పాల్గొంటూ మండలంలోని గ్రామాల్లో కూడా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ నిత్యం ప్రజా సమస్యలు, రైతాంగ, కార్మిక కూలీల సమస్యల పైన అనేక పోరాటాలు సమస్యలపరిష్కారానికి కృషిచేసి మండలంలోని ప్రజల మన్న లను పొందారు. 1995 సంవత్సరంలో పెద్దవ డుగూరు సర్పంచ్ ఎన్నికలలో సీపీఐ అభ్యర్థిగా ఏ పార్టీతో పొత్తు లేకుండా ప్రజాబలంతో పోటీ చేసి ఘన విజయం సాధించారు. 1995 నుండీ 2000 సం? వరకు పెద్దవ డుగూరు సర్పంచ్ గా పని చేస్తూ పెద్దవడు




గూరు గ్రామ అభివృద్ధికి నిజాయితీ, నిబద్ధత తో పనిచేస్తూ పెద్దవడుగూరు గ్రామపంచాయతీ. ప్రజలు మన్నలను పొందారు. మండలంలోని పెత్తందార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటంలో క్రియాశీలకంగా వ్యవహరించడంతో పెత్తందారుల కుట్ర కేసులో భాగంగా ఏడు సంవత్సరాల జైలు జీవితం కూడా గడిపారు. రామిరెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు నారాయణ, లింగన్న, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఓబిరెడ్డి సిపిఐ నాయకులు రంగస్వామి, దౌలా సాబ్, నారాయణస్వామి, ఈశ్వరప్ప సుధాకర్ రెడ్డి, సుధాకర్ గౌడ్, ఓం నారాయణ ,అంజి, నాగేంద్ర శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# దుర్గి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఆంధ్ర ప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం స్టడీ సెంటర్.



**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా,దుర్గి మండల కేంద్రం లో వున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఈ సంవత్సరం ఆంధ్ర ప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (%ూూూూ%) ప్రారంభమైనది. ఈ కేంద్రం ద్వారా దూర విద్యా విధానం లో ఇంటర్మీడియట్ చదువుకోవచ్చు.దీనికి కావలసిన అర్హతలు.అభ్యర్థి వయస్సు కనీసం 15 సంవత్సరాలు.గరిష్ట వయోపరిమితి లేదు.10వ తరగతి లో ఉత్తీర్ణత పొంది కనీసం ఒక ఏడాది గ్యాప్ కలిగి ఉండవలెను.ఆర్ట్స్ మరియి సైన్స్ గ్రూపులు కలవు.10వ తరగతి తరువాత అనివార్య కారణముల వలన చదువు ఆపిన వారు,గృహిణులు, వయోజనులు వంటి వారికి ఇంటర్మీడియట్ పూర్తి చేయడానికి ఇది ఒక మంచి అవకాశం.కావున అభ్యర్థులు ఈ జూలై 31 వ తారీకు లోపు ఆన్లైన్ లో అడ్మిషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవలెను.పూర్తి వివరాలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.వేణు ను 9866687226 నెంబరుకు సంప్రదించవలెను.

# మాజీ వార్డ్ నెంబర్ కుటుంబానికి ఆర్థిక సహాయం..

## మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్ అందజేత..

**నమస్తే హైదరాబాద్ :** అనారోగ్యంతో మంచానికే పరిమితమైన సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం గుండ్ల పహాడ్ గ్రామ పంచాయతీ నర్లింగలగూడెం గ్రామానికి చెందిన.భూక్యా యశోద.దేవోజి కుటుంబానికి పాలకీడు మండలం మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్ గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతూ పలు హాస్పటల్లో చికిత్స పొందుతూన్న యశోదను ఎంపీపీ గోపాల్ నాయక్ పరామర్శించారు. తక్షణ ఆరోగ్య కర్చుల నిమిత్తం ఆమెకు 10.000 ఆర్థిక సహాయం చేసిన ఆయన మెరుగైన వైద్యం చేసుకునేందుకు రాష్ట్ర భారీ నీటిపారుదల. ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవీడు మండలం మాజీ కోఆప్షన్ మెంబర్. ఎండి వాజిద్. గూగుల్ సైదా నేనావత్ వెంకటేశ్వర్లు.నాగు తదితరులు పాల్గొన్నారు



# నేతన్నలకు పనిముట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జెసి



**నమస్తే హైదరాబాద్ :** మండల కేంద్రం లోని దివాకర్ రెడ్డి ఫంక్షన్ హాల్ నందు పెద్దవడుగూరు క్లస్టర్ అభివృద్ధి పథకంలో భాగంగా చేనేత సోదర సోదరీమణులకు తాడిపత్రి శాసనసభ్యులు జెసి అష్మిత్ రెడ్డి చేతులమీదుగా మొదట విడత చేనేత పనిముట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుమారు 156 మగ్గం పనిముట్లు క్రిష్టిపాడు పెద్దవడుగూరు విరుపాపురం ఆవులంపల్లి చిన్నవడుగూరు కొత్తపల్లి తదితర గ్రామాలలోని చేనేత లబ్ధిదారులకు త్రీ లీవర్ లిఫ్టింగ్ మిషన్లు టూ లివర్ లిఫ్టింగ్ మిషన్లు మరియు ఫ్రేమ్ రూములు పంపిణీ చేయడం జరిగింది. దానితోపాటు శాసనసభ్యులు చేనేత కళాకారులు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కొత్త టెక్నాలజీ అలవర్చుకొని ముందుకు పోతూ సుఖమైన జీవితం గడపాలని నూతన వరవడిలో మగ్గం చీరలు నేసి సొసైటీకి మంచి చేకూర్చాలని మరియు పంపిణీ చేసిన పరికరాలు వారికి ఎంతగానో ఉపయోగపడతాయని బాగా ఉపయోగించుకోవాలని కోరారు. దానితో పాటు ఇప్పుడు పంపిణీ చేయు పరికరాలు చేనేతకారులకు వారి శ్రమను తగ్గించి ఎక్కువ రోజులు పనిచేయు విధంగా చేస్తాయని తెలియజేశారు. ఈ క్లస్టర్ లో మూడు సంవత్సరాలలో అమలు చేయబడతాయి. అందులో భాగంగా మొదటి విడతలో 143 లీవర్ లిఫ్టింగ్ మిషన్లు,7 ఫ్రేమ్ రూమ్ లు, 6 టు లివర్ లిఫ్టింగ్ మిషన్లు చేనేత కళాకారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి వరప్రసాద్, వీవర్స్ సర్వీస్ సెంటర్ నుంచి పృధ్వీరాజ్ హేరంభరావు, అభివృద్ధి అధికారి బసవరాజు, సహాయ అభివృద్ధి అధికారి మరియు నోడల్ ఆఫీసర్ మురళీమోహన్ , సహాయ అభివృద్ధి అధికారి కాంతారావు మరియు హరి ప్రసాద్ రెడ్డి, స్థానిక ఎమ్మార్వో ఉషారాణి , ఎంపీడీవో బాబాసాహెబ్, ఏపీడి, తెలుగుదేశం నాయకులు చిన్నవడుగూరు దివాకర్ రెడ్


# సీడ్ పత్తి కొనుగోలుపై ఆంక్షలు సరికాదు

విత్తన పత్తిని ఎకరాకు రెండు క్వింటాళ్లు మాత్ర మే కొనుగోలు చేస్తామని ఆంక్షలు విధించడం సరికాదని జోగుళాంబ గద్వాల జిల్లా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జి ల్లా చైర్మన్ రంజిత్ కుమార్ అన్నారు. ఆర్గనైజర్లు ఆ నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాల ని డిమాండ్ చేశారు. బుధవారం గద్వాల పట్టణంలోని సమితి కార్యాలయంలో విత్తన పత్తి సాగు రైతు లతో అత్యసర సమావేశం నిర్వహించిన అనం తరం రంజిత్‌కుమార్ విలేకరులతో మాట్లాడా రు. ఆర్గనైజర్ల మోసపూరిత ఆంక్షలకు వ్యతిరేకంగా రైతులు అయిజ మండలంలో ఆందోళన చేస్తున్న సందర్భంగా అక్కడి వచ్చిన అధికారులు కలెక్టర్‌తో మాట్లాడి రైతులు, ఆర్గనై జర్లతో కలెక్టర్‌తో సమావేశం ఏర్పాటుకు నిర్ణ యించడం స్వాగతార్హమన్నారు. సాగు చేసిన రెండు నెలలకు క్రాసింగ్ జరిగే సమయంలో ఆంక్షలు విధిస్తున్న తీరు రైతులను మోసగించ డమేనన్నారు. రైతుపక్షపాతినని చెప్పుకునే ప్ర భుత్వం ఇక్కడి సీడ్ పత్తి రైతుల సమస్యలపై తక్షణ దృష్టి సారించాలన్నారు. లేని పక్షంలో నా ణ్యమైన విత్తనోత్పత్తికి మారుపేరుగా, కార్యదర్శి లవన్న, నాయకులు విష్ణు, గోపాల్, నేతన్న, కిష్టన్న, బీచుపల్లి, తిమ్మప్ప, కృష్ణ ఉన్నారు.ఖ

# రైతన్నలకు గుడ్ న్యూస్.. పీఎం ధన్ ధాన్య యోజనకు మోదీ కేబినెట్ ఆమోదం..

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పీఎం ధన్ ధాన్య యోజనకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశవ్యాప్తంగా 100 వ్యవసాయ జిల్లాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. వ్యవసాయ, దాని అనుబంధ రంగాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఏటా రూ.24వేల కోట్ల వ్యయంతో దేశ వ్యాప్తంగా 100 జిల్లాల్లో ఈ ప్రోగ్రామ్‌ని అమలు చేయనున్నారు. 2025-26 నుంచి ఆరేళ్ల కాలానికి 100 జిల్లాలను కవర్ చేసేలా పీఎం ధన్ ధాన్య యోజన పథకాన్ని ప్రవేశపెట్టనున్నారు. గ్రీన్ ఎనర్జీ రంగానికి ప్రోత్సాహం ఇవ్వాలని నిర్ణయించారు. %చీూజ% గ్రీన్ ఎనర్జీలో రూ. 20 వేల కోట్ల పెట్టుబడులకు నిర్ణయంచింది కేంద్ర కేబినెట్.. అలాగే, రోదసిలో 18 రోజులు గడిపి, అనేక ప్రయోగాలను నిర్వహించి విజయవంతంగా భూమికి తిరిగివచ్చిన వ్యోమగామి శుభాంశు శుక్లాను అభినందిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది. కాగా.. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార, ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం మీడియాకు వెల్లడించారు. ప్రతి రాష్ట్రంలో ఓ జిల్లాను పీఎం ధన్‌ధాన్య యోజన కింద వ్యవసాయ జిల్లాగా అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.వ్యవసాయ రంగంలో ఉత్పాదకతను పెంచడం, పంటల్లో వైవిధ్యీకరణ, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, గ్రామస్థాయిల్లో దిగుబడులను నిల్వ చేసేందుకు గోదాముల ఏర్పాటు %-% మౌలిక సదుపాయాల కల్పన, నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, రుణ లభ్యతను సులభతరం చేయడమే లక్ష్యంగా పీఎం ధన్ ధాన్య కృషి యోజనను రూపొందించినట్లు అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఉత్పాదకత తక్కువగా ఉండటం, అన్ని రుతువుల్లోనూ పంట సాగుబడి చేయకపోవడం, రుణ లభ్యత అత్యంత తక్కువగా ఉండటం అనే మూడు కీలక సూచికల ఆధారంగా 100 జిల్లాలను గుర్తించనున్నారు. ఈ పథకం సమర్థవంతంగా అమలు జరిగేలా పర్యవేక్షించేందుకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ధన్-ధాన్య జిల్లాలో ఈ పథకం పురోగతిని 117 పెర్ఫామెన్స్ ఇండికేటర్ల ద్వారా పర్యవేక్షణ జరగనుంది. దీని ద్వారా ఏటా 1.7కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరుతుందని పేర్కొంటున్నారు.

# సినిమా



## అప్పుడే ఓటీటీలోకి నితిన్ తమ్ముడు.. స్ట్రీమింగ్ ఎప్పుడు, ఎక్కడంటే?

రాబిన్ హుడ్ నిరాశపర్చడంతో తమ్ముడుపై భారీ ఆశలే పెట్టుకున్నాడు యూత్ స్టార్ నితిన్. పవన్ కల్యాణ్ టైటిల్, లయ రీ ఎంట్రీతో పాటు సినిమా పోస్టర్లు, టీజర్లు, ట్రైలర్లు ఆసక్తికరంగా ఉండడంతో రిలీజ్ కు ముందే తమ్ముడు మూవీపై పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యింది. దీనికి తోడు నిర్మాత దిల్ రాజు భారీగా ప్రమోషన్లు నిర్వహించారు. అయితే జులై 04న థియేటర్లలో విడుదలైన తమ్ముడు సినిమా ఆడియెన్స్ ను పూర్తిగా నిరాశపర్చింది. బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ గా మిగిలిపోయింది. దీంతో నితిన్ ఖాతాలో మరో ఫ్లాప్ మూవీ చేరక తప్పలేదు. వేణు శ్రీరామ్ తెరకెక్కించిన ఈ మూవీలో కాంతార బ్యూటీ సప్తమి గౌడ హీరోయిన్ గా నటించింది. లయ, వర్ష బొల్లమ్మ, సౌరభ్ సచ్‌దేవ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై సుమారు 75 కోట్ల రూపాయల బడ్జెట్‌తో దిల్ రాజ్ ఈ సినిమాను నిర్మించారు. అయితే ఆడియెన్స్ ను తమ్ముడు సినిమా ఏ మాత్రం ఆకట్టుకోలేకపోయింది. థియేటర్లలో డిజాస్టర్ గా నిలిచిన ఈ మూవీ ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేందుకు రెడీ అయ్యింది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుందని సమాచారం. ఈ నేపథ్యంలో ఆగస్టు 01 నుంచే తమ్ముడు సినిమా ఓటీటీలోకి రానుందని తెలుస్తోంది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడనున్నట్లు సమాచారం.

తమ్ముడు సినిమాలో స్వసిక విజయన్, హరితేజ, సౌరబ్ సచ్ దేవ, శ్రీకాంత్ అయ్యంగర్, టెంపర్ వంశీ, చమ్మక్ చంద్ర తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. మూవీకి కాంతార ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్ అందించారు. కేవీ గుహన్, సమీర్ రెడ్డి, సేతు సినిమాటోగ్రఫీని అందించారు. ప్రవీణ్ పుడి ఎడిటింగ్, జీఎం శేఖర్ ఆర్ట్ వర్క్, విక్రమ్ మోర్, రియల్ సతీష్, రవి వర్మ, రామ్ కిషన్ యాక్షన్ కొరియోగ్రఫిని అందించారు.





## ఉపవాసం రోజు ఎనర్జీ కోసం.. 7 డిఫరెంట్ స్టైల్స్ సబుదానా ఖిచ్డీ రెసిపీలు..!

ఉపవాసాల టైమ్ లో తేలికగా డైజెస్ట్ అయ్యే.. ఎనర్జీ ఇచ్చే ఫుడ్ కావాలంటే సబుదానా ఖిచ్డీ ఒక సూపర్ ఆప్షన్. ఇది శ్రావణం, నవరాత్రి వంటి పవిత్ర దినాల్లో చాలా మందికి ఫేవరెట్ ఉపవాస భోజనం. ప్రాసెస్ కూడా సింపుల్ గానే ఉంటుంది. కానీ కొద్దిగా మార్పులు చేస్తే ఈ టపియోకా పూసలతో (%ఖజూఅశీఝ జూఝతీశ్రీం%) చేసే ఖిచ్డీకి కొత్త రుచి, ఆకర్షణ యాడ్ అవుతాయి. ఇప్పుడు మనం 7 రకాల రుచికరమైన సబుదానా ఖిచ్డీల గురించి వివరంగా తెలుసుకుందాం.మహారాష్ట్ర స్టైల్ సబుదానా

ఇది సబుదానా ఖిచ్డీలో అత్యంత పాపులర్ పద్ధతి. రాత్రంతా నీటిలో నానబెట్టి సబుదానాను వడగట్టి.. వేపిన శెనగలు, జీలకర్ర, పచ్చి మిరపకాయలు, ఉడికించిన ఆలుగడ్డలతో కలిపి వండుతారు. చివరగా నిమ్మరసం, కొత్తిమీరతో గార్నిష్ చేస్తే రుచిగా ఉంటుంది. వ్రతాల్లో ఇష్టంగా తినే డిష్ ఇదే.

డ్రైఫ్రూట్స్ సబుదానా

ఉపవాసం రోజుల్లో స్పెషల్ గా, పండుగ వైబ్‌లో తినేందుకు ఈ వెర్షన్ పర్ఫెక్ట్. నెయ్యిలో సబుదానా వేపి దానిలో బాదం, జీడిపప్పు, ద్రాక్ష వంటివి కలిపితే కొద్దిగా తీపి రుచితో పాటు టేస్ట్, పోషక విలువ రెండూ పెరుగుతాయి.చల్లటి సబుదానా

వేసవిలో వచ్చే వ్రతాలకు.. శరీరాన్ని చల్లగా ఉంచి రిఫ్రెష్ చేసే వెర్షన్ ఇది. నానబెట్టిన సగ్గు బియ్యాన్ని.. కొద్దిగా పెరుగు, జీలకర్ర పొడి, రాక్ సాల్ట్ తో కలిపి చల్లగా వడ్డించవచ్చు. ఇది టేస్టీగా ఉండే సబుదానా రాయితాలా ఉంటుంది.

మసాలా సబుదానా

స్పైసీ ఇష్టపడే వారి కోసం ఇది బెస్ట్ వేరియేషన్. నెయ్యిలో అల్లం తురుము, పచ్చిమిర్చి ముక్కలు, మిరియాల పొడి వేయించి.. అందులో సబుదానా కలిపితే హాట్ గా తినేందుకు తయారవుతుంది. జీర్ణక్రియకు మంచిది.

సౌత్ ఇండియన్ సబుదానా ఉప్మా

దక్షిణ భారత వంటక టచ్ కావాలంటే.. నెయ్యిలో ఆవాలు, కరివేపాకు (వ్రత నియమాలకు అనుకూలంగా ఉంటే) తురిమిన కొబ్బరి వేసి తాలింపు చేసి అందులో సబుదానా కలపాలి. కొత్తిమీర, నిమ్మరసం జత చేస్తే దక్షిణాది ఉప్మా మాదిరిగా రుచిస్తుంది.

చిలగడదుంప సబుదానా

నార్మల్ ఆలుగడ్డ బదులు బాయిల్డ్ స్వీట్ పొటాటో (చిలగడదుంప) ముక్కలతో తయారు చేస్తే మితమైన తీపి రుచి వస్తుంది. ఇది ఫైబర్ ఎక్కువగా ఉండే కారణంగా డైటింగ్ చేస్తున్న వారికి.. బాడీకి శక్తినిచ్చే వ్రత భోజనంగా బాగుంటుంది.

ప్రోటీన్ రిచ్ సబుదానా

ప్రోటీన్‌ను మరింతగా పొందాలంటే రాజగిరా పిండిని (%=ఖయిఝస్త్రఅతీఝ ఖీశ్రీశీబతీ%) సబుదానాతో కలిపి తయారు చేయవచ్చు. ఇది నట్ లా టెక్స్చర్ ను ఇస్తుంది. పొట్ట నిండినట్లుగా అనిపిస్తుంది. పూర్తిస్థాయి ఉపవాస దినాల్లో ఇది మంచి ఎనర్జీని ఇవ్వగల సామర్థ్యం కలిగి ఉంటుంది.

సబుదానా జిగురుగా మారకుండా.. ఫ్లఫీగా రావాలంటే ఈ టిప్స్ ఫాలో అవ్వండి..

సబుదానాను 5 నుంచి 6 గంటల పాటు లేదా రాత్రంతా తక్కువ నీటిలో నానబెట్టాలి (నీరు దాని ఎత్తుకి సమానంగా ఉండాలి).

వండే ముందు రెండు మూడు సార్లు నీళ్లలో కడగాలి.. స్టార్చ్ తొలగిపోతుంది.

పూర్తిగా నీరు తీసేసి వాడితే జిగురుగా మారదు.

పొడిగా ఉండేందుకు వేపిన శెనగపప్పును చక్కగా కలిపితే రుచి కూడా మెరుగుపడుతుంది.

ఈ ఉపవాసాల టైమ్ లో రుచిని, ఆరోగ్యాన్ని రెండింటినిచ్చే సగ్గుబియ్యం కిచిడీని ఈ రకంగా ఒకసారి ట్రై చేయండి. ఒక్కో రకంలోనూ కొత్త టేస్ట్.. అలాగే ఎనర్జీ ఇచ్చే పోషకాలు ఉన్నాయి.



## కరివేపాకుతో కత్తిలాంటి లాభాలు..

కరివేపాకుతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది జీర్ణక్రియకు మాత్రమే ఉపయోగపడుతుందనే ఆలోచన చాలా మందిలో ఉంది. కానీ ఇది అనేక వ్యాధులకు దివ్య ఔషధం కూడా. శరీరం నుండి విష పదార్థాలను తొలిగించే శక్తి కరివేపాకుకు ఉంది. జుట్టు ఆరోగ్యాన్ని కాపాడటం, మధుమేహాన్ని నియంత్రించడం, యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉండటం వంటి ఉపయోగాలు ఉన్నాయి. అదనంగా ఉదయం ఖాళీ కడుపుతో కరివేపాకులను పచ్చిగా తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. కాబట్టి కరివేపాకులను తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో చూద్దాం.బరువు తగ్గడానికి ఎలా సహాయపడుతుంది?

ఈ ఆకులలో కార్బజోల్, ఆల్కలీన్ ఉంటాయి. ఇవి త్వరగా బరువు తగ్గడానికి సహాయపడతాయి. మీరు ప్రతిరోజూ ఖాళీ కడుపుతో 5 నుండి 7 ఆకులను నమిలితే, మీ బెల్లీ ఫ్యాట్ త్వరగా తగ్గుతుంది. లేకపోతే టీ చేసుకుని తాగినా మంచి ఫలితాలు ఉంటాయి. టీ రుచిగా ఉండేందుకు అవసరమైతే నిమ్మరసం, తేనే జోడించకోవచ్చు. ఇది మీ శరీరం నుండి అదనపు కొవ్వును తగ్గించడమే కాకుండా మలినాలను కూడా తొలగిస్తుంది. 1 నెలలో మీ బరువులో తేడా కనిపిస్తుంది. అంతేకాకుండా కరివేపాకులోని యాంటీఆక్సిడెంట్లు, ఆల్కలాయిడ్లు మీ జీవక్రియను పెంచుతాయి.

## టెస్టులు, టీ20ల నుంచి రిటైరైనా ఐసీసీలో తగ్గేదేలే.. అగ్రస్థానంలోనే విరాట్ కోహ్లీ..!

భారత క్రికెట్ దిగ్గజం, రికార్డుల రారాజు విరాట్ కోహ్లీ తన కెరీర్‌లో మరో అద్భుతమైన మైలురాయిని చేరుకున్నాడు. టెస్టులు, టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయినప్పటికీ, ఐసీసీ (అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్) ర్యాంకింగ్స్‌లో మెగా రికార్డును నెలకొల్పిన ప్రపంచంలోనే తొలి ఆటగాడిగా నిలిచాడు. మూడు ఫార్మాట్లలోనూ (టెస్టులు, వన్డేలు, టీ20లు) 900ం రేటింగ్ పాయింట్లు సాధించిన ఏకైక ఆటగాడిగా విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు.బుధవారం (జులై 16, 2025) ఐసీసీ తన టీ20ఐ రేటింగ్స్‌ను అప్‌డేట్ చేసింది. ఈ అప్‌డేట్‌లో విరాట్ కోహ్లీ ఆల్‌టైమ్ టీ20ఐ రేటింగ్ 897 నుంచి 909 పాయింట్లకు పెరిగింది. దీంతో అతను టెస్టుల్లో (937), వన్డేల్లో (911), ఇప్పుడు టీ20ల్లో (909) కూడా 900ం రేటింగ్ పాయింట్లు సాధించిన ఏకైక ఆటగాడిగా నిలిచాడు. ఇది అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో మునుపెన్నడూ లేని రికార్డు.విరాట్ కోహ్లీ సాధించిన రేటింగ్ పాయింట్లు: టెస్టులు: 937 పాయింట్లు (భారత బ్యాట్స్‌మెన్‌లలో అత్యధికం, ఆల్‌టైమ్ 11వ అత్యధికం) – 2018లో ఇంగ్లండ్ పర్యటనలో సాధించాడు. వన్డేలు: 911 పాయింట్లు – 2018లో ఇంగ్లండ్ పర్యటనలో సాధించాడు. టీ20లు: 909 పాయింట్లు (కొత్తగా అప్‌డేట్ చేసినవి).2024 టీ20 ప్రపంచకప్ ఫైనల్ తర్వాత టీ20 అంతర్జాతీయ క్రికెట్‌కు, ఆపై ఇటీవల టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విరాట్ కోహ్లీ, కేవలం వన్డే క్రికెట్‌కు మాత్రమే అందుబాటులో ఉన్నాడు. అయితే, టెస్టులు, టీ20ల నుంచి రిటైర్ అయినప్పటికీ, అతని ఆటతీరు, నిలకడ ఇప్పటికీ ప్రపంచ స్థాయిలోనే ఉన్నాయని ఈ ఐసీసీ రికార్డు నిరూపిస్తుంది. ఇది కేవలం పరుగుల సంఖ్య మాత్రమే కాదు, అన్ని ఫార్మాట్లలో అతని టెక్నికల్ పవర్‌కు, ఒత్తిడిని తట్టుకుని ఆడగల సామర్థ్యానికి, అద్భుతమైన నిలకడకు నిదర్శనం.టీ20ల్లో డేవిడ్ మలన్ (919), సూర్యకుమార్ యాదవ్ (912) తర్వాత ఆల్‌టైమ్ అత్యధిక టీ20ఐ రేటింగ్ పాయింట్లలో కోహ్లీ మూడో స్థానంలో నిలిచాడు. టెస్టులు, వన్డేలు, టీ20లలో ఏకకాలంలో నంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా నిలిచిన అరుదైన ఘనత కూడా కోహ్లీకి ఉంది.



## బుమ్రాను గాయపరిచేందుకే స్టోక్స్, ఆర్చర్ అలా చేశారు: మాజీ క్రికెటర్ సంచలన ఆరోపణలు

చిరస్మరణీయ ఘట్టం. నాట్‌వెస్ట్ సిరీస్ ఫైనల్‌లో ఇంగ్లండ్‌పై భారత్ సాధించిన విజయంలో కీలక పాత్ర పోషించిన భారత మాజీ క్రికెటర్, ప్రస్తుతం కామెంటేటర్‌గా కొనసాగుతున్న మహ్మద్ కైఫ్, సంచలన ఆరోపణలు చేశాడు. ఇటీవల ముగిసిన భారత్–ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌లో ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్, పేసర్ జోఫ్రా ఆర్చర్‌లు భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాను ఉద్దేశపూర్వకంగా గాయపరచడానికి ప్రణాళిక వేసుకున్నారని ఆయన పేర్కొన్నాడు.

లార్డ్స్ టెస్ట్, బుమ్రాపై బౌన్సర్ల వర్షం..

లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్ట్ మ్యాచ్‌లో భారత్ ఓటమి పాలైన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో జస్ప్రీత్ బుమ్రా బ్యాటింగ్ చేస్తున్నప్పుడు, ఇంగ్లాండ్ బౌలర్లు అతనికి వరుసగా బౌన్సర్లు సంధించారు. దీనిపై మహ్మద్ కైఫ్ మాట్లాడుతూ, "స్టోక్స్, ఆర్చర్ బుమ్రాకు బౌన్సర్లు వేయడానికి ప్లాన్ చేసుకున్నారు. అతను ఔట్ కాకపోతే, వేలికి లేదా భుజానికి తగిలి గాయపర్చాలని చూశారు. తమ బ్యాట్స్‌మెన్‌లకు కష్టంగా అనిపించే ప్రధాన బౌలర్‌ను గాయపరచాలని బౌలర్ల మనసులో ఉంటుంది. ఇది ప్లాన్, ఆ తర్వాత అదే పనిచేసింది" అని తన యూట్యూబ్ ఛానెల్‌లో వ్యాఖ్యానించాడు.

బుమ్రా ఆ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో 54 బంతులు ఎదుర్కొని 5 పరుగులు మాత్రమే చేశాడు. అయితే, రవీంద్ర జడేజాతో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. బుమ్రా ఎదుర్కొన్న బంతుల్లో ఎక్కువ భాగం షార్ట్ పిచ్ లేదా బౌన్సర్‌లే కావడం గమనార్హం. ఇంగ్లండ్ బౌలర్లు కేవలం బుమ్రాను ఔట్ చేయడమే కాకుండా, అతని వేలికి లేదా భుజానికి గాయం చేయాలనే ఉద్దేశంతో ఉన్నారని కైఫ్ ఆరోపించాడు. చివరికి, స్టోక్స్ వేసిన బౌన్సర్ల వలనే బుమ్రా ఔట్ అయ్యాడని కైఫ్ అభిప్రాయపడ్డాడు.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..